17 వ వసంతంలోకి

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

అనంతపురం | శ్రీ సత్యసాయి

ఆదివారం | 26 మే 2024 | పేజీలు 8

## పోలీసు హెడ్ క్వార్టర్స్‌లోని వివిధ విభాగాల నిర్వహణను పరిశీలించిన జిల్లా ఎస్పీ

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్

అనంతపురం పోలీసు హెడ్ క్వార్టర్స్ లో నిర్వహిస్తున్న వివిధ విభాగాలను జిల్లా ఎస్పీ గౌతమిశాలి శనివారం సందర్శించారు. ఆయా విభాగాల నిర్వహణ ఎలా కొనసాగుతుందో అడిగి తెలుసుకున్నారు. జిల్లా పోలీసు కార్యాలయంలోని స్పెషల్ బ్రాంచి, ఐ.టి కోర్ టీం, డీసీఆర్బీ, డిపిఓలోని వివిధ విభాగాలు మరియు ఎలెక్షన్ సెల్, పోలీస్ కంట్రోల్ రూం, ఈ సర్వేలెన్స్, సైబర్ సెల్, డయల్ - 100 విభాగాలను జిల్లా ఎస్పీ సందర్శించి అక్కడి సిబ్బంది పని తీరు, నిర్వహణపై ఆరా తీశారు. సిబ్బందితో మాట్లాడి వారి విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. సమయపాలన పాటిస్తూ కేటాయించిన పనులను సకాలంలో పూర్తీ



చేసేలా శ్రమించాలని సూచించారు. జిల్లా ఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఆర్ విజయభాస్కర్ రెడ్డి, స్పెషల్ బ్రాంచి సి.ఐ లు జాకీర్ హుస్సేన్, ఇందిర మరియు ఆయా విభాగాల పోలీసు అధికారులు వెంట వెళ్లారు.




## కార్పొరేట్ 'కాట్' కాంట్రవర్సీ

**వసతి పొందాలంటే 50 శాతం ఫీజు ఒకేసారి చెల్లించాలని హుకుం...**

విద్యాసంస్థల వసతి గృహాల్లో ఏ నియమ నిబంధనల ప్రకారం వేలాది రూపాయల ఫీజులు వసూలు చేస్తున్నారు..? విడతల వారీగా చెల్లించే అవకాశం ఉన్నా.. ఎందుకు ముందుగానే 50 శాతం ఫీజు చెల్లించాలి..? ఉన్నత చదువులు చదవాలనుకున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజుల దెయ్యం పట్టిన విద్యాసంస్థల ధన దాహానికి అప్పుల ఊబిలో కూరుకుపోతే ఎవరు బాధ్యత వహిస్తారు..? స్పందించాల్సిన జిల్లా విద్యాశాఖ అధికారులు చోద్యం చూస్తుంటే.. జిల్లా కలెక్టర్ అయినా కొరడా ఝుళిపిస్తారా..?

అనంతపురం విద్య మేజర్ న్యూస్

గ్రామీణ ప్రాంత విద్యార్థులు ఉన్నత విద్య చదవాలంటే పట్టణాలు నగరాలపై ఆధార పడాల్సిన పరిస్థితి. సహజంగానే గ్రామీణ ప్రాంతాల నుండి వచ్చే విద్యార్థులు వసతి గృహాల్లో ఉంటూ విద్యను అభ్యసిస్తారు. దీన్నే ఆదాయ వనరుగా మలుచుకున్న కార్పొరేట్ విద్యాసంస్థలు కాట్ కాంట్రవర్సీని తెరమీదికి తీసుకొచ్చాయి. వాస్తవానికి వసతి గృహాల్లో ఉండే విద్యార్థులు విడతలవారీగా ఫీజు చెల్లించే వెసులుబాటు ఉంటుంది.

04 పేజీలో

### అప్పుడే కాట్ కన్ఫామ్ అంటూ మెలిక...

**విద్యార్థుల తల్లిదండ్రులకు తప్పని ఆర్థిక భారం...**

**గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఇబ్బందులు పట్టించుకోని విద్యాశాఖ అధికారులు...**

**జిల్లా కలెక్టర్ అయినా స్పందించేనా..?**

## అన్నా.. ఎవరు గెలుస్తారో చెప్పన్నా!!

ఎవరి లెక్కలు వారివే

- రోజుకో విశ్లేషణ... పూటకో వ్యాఖ్యానం
- అంతర్మథనంలో ఓటర్లు



అన్నా... ఎవరు గెలుస్తారో చెప్పన్నా... టెన్షన్తో తట్టుకోలేక పోతున్నాం... మన సర్వే రిపోర్ట్ ఎలా ఉంది ఏం పర్వాలేదు కదా? ఈసారి గెలుపు పక్కా అనడంతో కాసేపు ఆనందం.. ఈలోపు మా అభ్యర్థి 10,000 ఓట్ల మెజార్టీతో గెలుస్తారని అవతల పార్టీ వాళ్ల సమాచారం. అంతే మళ్లీ డీలా.. ఇలా అభ్యర్థుల గెలుపోటములు ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలను టెన్షన్‌కు గురిచేస్తోంది.

n ధర్మవరం మేజర్ న్యూస్ -

సర్వే ఎవరు చేయించారు మనమే చేయించుకున్నాం. కాబట్టి మనమే గెలుస్తాం అలా కాకుండా నిష్పక్షపాతంగా ఎవరైనా సర్వే చేస్తే బాగుండును అన్న ప్రశ్న ప్రధాన పార్టీల నాయకుల్లో వ్యక్తం అవుతోంది. సార్వత్రిక ఎన్నికల ఓట్ల ప్రక్రియ సమయం దగ్గర పడడంతో అందరిలోనూ ఒకటే ఉత్కంఠ. 20 వేల నుంచి 30 వేల మెజార్టీతో విజయం సాధిస్తామని అభ్యర్థులు సైతం ఐదువేల ఓట్లతోనైనా గట్టెక్కడం ఖాయమంటున్నారు. సత్య సాయి జిల్లాలో ఆరు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ప్రధాన పోటీ

03



### ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో
## వార్డుల పరిశీలన

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** నగరంలోని ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో శనివారం అధికారంలు వార్డులను పరిశీలించారు. ఇటీవల నిధులతో ఆసుపత్రిలో నిర్వహించిన వివిధ పనులకు సంబంధించిన అంశాలను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు, ఏపీ ఎం ఎస్ ఐ డి సి ఈఈ మహబూబ్ నేతృత్వంలో ఓపి సెంటర్, మార్చురీలో జరిగిన అభివృద్ధి పనులను వారు పరిశీలించారు. డైరెక్టర్ ఆఫ్ మెడికల్ ఎడ్యుకేషన్ నేతృత్వంలో పెద్ద ఎత్తున ఆసుపత్రిలో అభివృద్ధి పనులను చేపట్టామన్నారు. వాటికి సంబంధించి నిధులను పూర్తిగా పారదర్శకంగా వినియోగించామన్నారు. వీటిలో ఎలాంటి అవినీతికి అక్రమాలకు తావు లేకుండా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఆసుపత్రి పరిధిలో

మిగతా 4లో



## 'సూర్య' కథనానికి స్పందన

**క్యాజువాలిటీలో మారిన డోర్**

**చెప్పుకుంటే సిగ్గుచేటు అనే కథనంతో చలనం**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :

ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలోని క్యాజువాలిటీలో సూర్య ప్రచురించిన కథనానికి స్పందన లభించింది. ఇటీవల సూర్య దినపత్రికలో చెప్పుకుంటే సిగ్గుచేటు అనే కథనంతో వార్తలు ప్రచురించిన నేపథ్యంలో అధికార యంత్రాంగం కదిలించింది. దీంతో క్యాజువాలిటీలో ఉన్న నర్సులకు సంబంధించిన డ్రెస్సింగ్ రూమ్ కు ప్రత్యేకంగా డోర్ ను ఏర్పాటు చేసి వారు ప్రత్యేకంగా స్పందించారు. దీంతో నర్సులు ప్రత్యేకంగా కృతజ్ఞతాలను సూర్య దినపత్రికకు తెలియజేశారు.

### హనుమంత వాహనంపై
## దర్శనమిచ్చిన నరసింహ స్వామి

ఉరవకొండ, మేజర్ న్యూస్ :

ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం బ్రహ్మోత్సవాలు వేడుకగా కొనసాగుతున్నాయి. బహుళ విదియ శనివారం నరసింహస్వామి హనుమంత వాహనంపై విహరిస్తూ భక్తులకు దర్శనమిచ్చారు. ఆలయ అధికారి కె.విజయ్ కుమార్ ఆదేశాల మేరకు ప్రధాన అర్చకులు ద్వారకానాథ్ చార్యుల పర్యవేక్షణలో అర్చకులు



మయూరం బాలాజీ చార్యులు వేకువ జామునే నరసింహస్వామి మూలమూర్తి కి మహాభిషేకం, సుగంధ పరిమళాల అలంకరణ, విశేష అర్చనలు, విశిష్ట పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు స్వామి దర్శన భాగ్యం కల్పించి వారికి తీర్థప్రసాదాలను అందజేశారు. తదుపరి శ్రీదేవి, భూదేవి సమేత స్వామి వారి ఉత్సవమూర్తులను పట్టు వస్త్రాలతో అందంగా అలంకరించి పల్లకీపై కొలువు తీర్చారు. బాజా భజంత్రీలు నడుమ ఉత్సవ మూర్తులను ఊరేగింపుగా హనుమంత వాహనం వద్దకు చేర్చారు. తదనంతరం విశేష పూజలు జరిపి ఆలయ పురవీధుల వెంబడి మేళ తాళాలు మంగళ వాయిద్యాల నడుమ స్వామి వారిని ఊరేగించారు.

మిగతా 04

# జెసి ప్రభాకర్ రెడ్డి జన్మదినం సందర్భంగా అన్నదానం



**అనంతపురం, మేజర్ న్యూస్ :** జేసీ ప్రభాకర్ రెడ్డి వీరాభిమాని శ్రీకాంత్ ఆయన జన్మదినాన్ని పురస్కరించుకొని నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు అన్నదానం నిర్వహించారు... ఈ సందర్భంగా శ్రీకాంత్ మాట్లాడుతూ ప్రజల సేవలో నిరంతరం మునిగితేలే జేసీ ప్రభాకర్ రెడ్డి లాంటి నాయకుడు అనంతపురం జిల్లా ప్రజలకు ఎంతో అవసరం అన్నారు. ఆయన చూపిన బాటలో యువత నడిస్తే క్రమశిక్షణతో దేశ ఆర్థిక అభివృద్ధికి దోహదపడిన వారు అవుతారని శ్రీకాంత్ పేర్కొన్నారు ... ఈ అన్నదాన కార్యక్రమంలో కృష్ణం రఘు, మహబూబ్ బాషా, సాదిక్, భూపాల్ రెడ్డి, రుద్రంపేట నాగభూషణం, రాజీవ్ గాంధీ, జిలాన్, ఇస్మాయిల్ ,ప్రభాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# బెలుగుప్ప మండలంలో భారీ వర్షం

### పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** బెలుగుప్ప మండలంలో శుక్రవారం రాత్రి గాలి ఉరుములు మెరుపులతో భారీ వర్షం కురిసింది. బెలుగుప్ప మండలంలోని సమీపంలో ఉన్న ఊరువంక బ్రిడ్జి పై నీరు రావటంతో బస్సులకు అంతరాయం కలిగింది. అంతేగాక బ్రాహ్మణపల్లి సబ్ స్టేషన్‌లో రాత్రి కురిసిన వర్షానికి పరిసరాలు నీటితో మునిగిపోయాయి. అలాగే యలగల వంక గ్రామంలో వర్షానికి గుడిసె కూలిపోవడం జరిగింది. వర్షపు గాలులకు విద్యుత్ స్తంభాలు సైతం విరిగిపోవడంతో మండలంలో రాత్రి నుంచి విద్యుత్ సరఫరా లేకపోవడంతో ప్రజలు నానా అవస్థలు పడడం జరిగింది. మండల వ్యాప్తంగా వర్షం కురయడంతో భూగర్భ జలాలు మెరుగుపడతాయని రైతులు ఆనందం వ్యక్తం చేశారు. అంతేగాక వర్షాలు మంచి సమయంలో పడటంతో రైతులు పొలం పనులు చేసుకొనడానికి, ఇలాగే వర్షాలు పడితే సరైన సమయంలో విత్తనం విత్తుటకు వీలుంటుందన్నారు మంచి వేసవికాలంలో వర్షం రావడంతో వాతావరణం చల్లబడటంతో వేసవి తాపము నుంచి ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు.

### పదవ తరగతి హింది సప్లిమెంటరీ పరీక్షకు 10 శాతం హాజరు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్ :** పదో తరగతి సప్లిమెంటరీ పరీక్షలలో భాగంగా శనివారం అనంతపురం జిల్లా వ్యాప్తంగా 45 కేంద్రాల్లో నిర్వహించిన హిందీ పరీక్షకు కేవలం 10 శాతం మంది విద్యార్థులే హాజరు కావడం గ్రహనీయం. మొత్తం 1680 మంది విద్యార్థులు పరీక్షలు రాయాల్సి ఉండగా 1510 మంది గైర్హాజరు కావడంతో కేవలం 170 మంది హాజరు కాగా 10 శాతం హాజరు నమోదైన అంటూ పరీక్షల విభాగం ఏసి గోవింద్ నాయక్ తెలిపారు.

# కంపెనీ డ్రైవ్‌లో 26 మంది ఎంపిక

### - శ్రీ సత్య కృప మహిళా డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ పెద్దిరెడ్డి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణంలోని శ్రీ సత్య కృప మహిళా డిగ్రీ కళాశాలలో అల్ట్రస్ట్ కంపెనీవారు ప్రస్తుతం కళాశాలలో తృతీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థినీలకు కంపెనీవారు డ్రైవ్ నిర్వహించారు. ఈ డ్రైవ్ లో నూరు మంది విద్యార్థులు పాల్గొనగా 26 మంది ఎంపిక కావడం జరిగిందని కరెస్పాండెంట్ పెద్దిరెడ్డి తెలిపారు. అనంతరం కరెస్పాండెంట్ మాట్లాడుతూ విద్యార్థులు డిగ్రీ చదువుకుంటూ ఇటువంటి కంపెనీ డ్రైవ్ లో పాల్గొనడం ఎంతో ఉపయోగమని, ఎంపికైన వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని, ఎంపిక కాకుండా డ్రైవ్ లో పాల్గొన్న వారికి అనుభవం వస్తుందని తెలిపారు. విద్యార్థులందరూ కూడా చక్కటి చదువును చదువుతూ ఇటువంటి కంపెనీల యొక్క ఇంటర్వ్యూలకు, కంపెనీ డ్రైవర్లకు పాల్గొంటే మంచి నైపుణ్యం, అనుభవం వస్తుందని భవిష్యత్తులో మరిన్ని పోటీలకు ఈ అనుభవం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. అనంతరం కళాశాల కరెస్పాండెంట్ కళాశాల ప్రిన్సిపాల్ అధ్యాపక బృందం ఎంపికైన విద్యార్థినిలను అభినందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిబ్బంది తరుణ్ కుమార్, నాగేంద్ర, పాల్గొన్నారు.



నారాయణ స్కూల్ అక్కడ..



పుస్తకాలు విక్రయిస్తున్న గది ఇక్కడ

# స్కూల్ అక్కడ.. పుస్తకాలు ఇక్కడ..

### మరి జిల్లా విద్యాశాఖ అధికారులు ఎక్కడ..?

### ఏమి చోద్యం చూస్తున్నారో..? విద్యార్థి సంఘాలు ఆధారాలు చూపినా పట్టించుకోరు..

### నారాయణ బుక్స్ డంప్ గది వద్ద ఏఐఎస్ఎఫ్ ఆందోళన..

> "ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు తెలివి మీరిపోతున్నాయి. స్కూల్ అక్కడ.. పుస్తకాలు ఇక్కడ.. ఇదేదో కొత్త ఆలోచన ఏమి కాదు. అనేక సంవత్సరాలుగా నారాయణ, శ్రీ చైతన్య, భాష్యం, ఎస్సార్, తదితర ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు అవలంబిస్తున్న విధానమే. స్కూల్ అక్కడ... పుస్తకాలు ఇక్కడ.. అయితే విద్యాహక్కు చట్టానికి తూట్లు పొడుస్తుంటే పట్టించుకోవాల్సిన విద్యాశాఖ అధికారులు ఎక్కడ అన్న ప్రశ్నకు సమాధానం మాత్రం మైసూర్ బోండాలో మైసూర్ ల మారింది. విద్యార్థి సంఘాల నాయకులు ఆప సోపాలు పడి ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థలు పుస్తకాలను విక్రయిస్తున్నాయని ఆధారాలు చూపుతున్న.. పత్రికల్లో ఫోటోలతో కథనాలు వచ్చినా.. ఏమి చోద్యం చూస్తున్నారో కానీ అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారులు మాత్రం పట్టించుకోరు గాక పట్టించుకోరు."

**అనంతపురం విద్య మేజర్ న్యూస్**

ఇక తాజాగా ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రమణయ్య కుల్లాయి స్వామి ఆధ్వర్యంలో శనివారం నగరంలోని సైఫుల్ల ఫ్లైఓవర్ బ్రిడ్జి వెనుక భాగాన ఒక గదిని అద్దెకు తీసుకొని అందులో నారాయణ విద్యాసంస్థలకు సంబంధించిన పుస్తకాలను నిల్వచేసి విక్రయిస్తున్న గది వద్ద ఆందోళనకు దిగారు. ఒలంపియాడ్, ఈ టెక్నో, సీబీఎస్సీ అంటూ పేర్లు చెప్పుకొని రూ. 6000 నుంచి 15 వేల వరకు పుస్తకాలను విక్రయిస్తున్నారని దుయ్యబట్టారు. ఇప్పటికైనా జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించి నారాయణ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నగర అధ్యక్ష కార్యదర్శులు మంజునాథ్, ఉమా మహేష్, జిల్లా ఉపాధ్యక్షులు వంశీ, నగర నాయకులు హర్ష, రారాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# మంచి చదువు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని ఇస్తుంది

### - అధ్యక్షులు మాల గుండ్ల మల్లికార్జున



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మంచి చదువు భవిష్యత్తులో ఉన్నతమైన స్థానాన్ని కల్పిస్తుందని కురుబ కళ్యాణ మండపం అధ్యక్షులు మాలగుండ్ల మల్లికార్జున, ప్రధాన కార్యదర్శి కప్పల బలరాముడు తెలిపారు. ఈ సందర్భంగా యశోదమ్మ, వకీలు పెద్దయ్య కురుబ కళ్యాణ మండపము నందు అధ్యక్షులు మాలగుండ్ల మల్లికార్జున ఆధ్వర్యంలో కురుబ కుల విద్యార్థినీ, విద్యార్థులకు ప్రతిభా అవార్డుల పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమము నందు 10వ తరగతిలో 500 కు పైగా మార్కులు సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. 10వ తరగతిలో కుమారి బిల్లే యశస్విని 588 మార్కులు, కుమారి గొంగటి ధనలక్ష్మి 586 మార్కులు, కుమారి బిల్లే అమృత 582 మార్కులు సాధించిన విద్యార్థులకు ప్రథమ బహుమతి రూ.5000లు, మొమెంటో, రెండవ బహుమతి రూ.3000లు, మొమెంటో, మూడవ బహుమతి రూ.2000లు, మొమెంటో గారు అందజేశారు. అదేవిధంగా 500 కు పైగా మార్కులు సాధించిన దాదాపు 50 మంది విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతిగా రూ.1000లతో పాటు మొమెంటోలు బహుమతి ప్రదానం కురుబ సంఘం వారు అందజేశారు. అలాగే ఇంటర్మీడియట్ నందు 984 మార్కులు సాధించిన కుమారి పసవుల ప్రీతికి ప్రథమ బహుమతి, 970 మార్కులు సాధించిన కుమారి బండి సాయి కీర్తి కి ద్వితీయ బహుమతి, 967 మార్కులు సాధించిన కుమారి కాపాడం చంద్రికా రాణికి తృతీయ బహుమతి ప్రదానం చేశారు. తదుపరి 20 మంది విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతి ప్రదానం చేయడం జరిగిందని వారు తెలిపారు. వీరితో పాటు వివిధ శాఖలలో ఉదోగాలు సాదించిన వారికి ఎంబిబిఎస్ నందు సీట్లు సాధించిన వారికి ఐఐటి నందు సీట్లు సాధించిన వారికి ఆత్మీయ సన్మానము నిర్వహించామని తెలిపారు. కురుబ విద్యార్థులకు ప్రతి సంవత్సరం కళ్యాణ మండపము కమిటీ ప్రతిభా అవార్డు ప్రదాన కార్యక్రమము, కనకదాస జయంతి ఉత్సవాలు జరుపబడునని తెలిపారు. కార్యక్రమములో కోశాధికారి బండి ఉజ్జినప్ప, ఉపాద్యక్షులు కోటి వెంకటేష్, గవ్వల బాబు, సహాయ కార్యదర్శి బులగుండ్ల నాగార్జున, డైరెక్టర్ కె. సి. నారాయణ స్వామి, ఆకులేటి వెంకటేష్, శీరిపి రామాంజినేయులు, నారాయణ శేట్, గిరక మల్లికార్జున, గిరక మనోహర్, గిరక మురళీ, కమతం ఈశ్వరయ్య, పామాల శ్రీనివాసులు, పామాల సుధాకర్, కోటి వెంకప్ప, దేవర సత్యనారాయణ, బులగొండ్ల నాగరాజు మరికొంత మంది డైరెక్టర్స్ తో పాటు ఉద్యోగుల సంఘం అద్యక్షులు ఆకులేటి రమేష్, కోటి బాబు, కనకదాస టీచర్స్ ప్రెసిడెంట్ కాపాడం ఈశ్వరయ్య, కార్యదర్శి చంద్ర మోహన్ వీరితో పాటు దాదాపు 500 మంది కురుబలు పాల్గొని కార్యక్రమమును జయప్రదం చేశారు.





# ఘనంగా పద్మశ్రీ కల్లూరి సుబ్బారావు 127 వ జయంతి వేడుకలు..

### కల్లూరు సుబ్బారావు త్యాగనిరతిని కొనియాడిన వక్తలు

**అనంతపురం విద్య మేజర్ న్యూస్:** పద్మశ్రీ కల్లూరు సుబ్బారావు 127 వ జయంతి వేడుకలు శనివారం సాయంత్రం స్థానిక లలిత కళ పరిషత్ లో ఘనంగా జరిగాయి. కల్లూరి సుబ్బారావు సేవలు, త్యాగనిరితిని కళాకారులు, వక్తలు కొనియాడారు. జయంతి ఉత్స వాలకు పరిషత్ అధ్యక్షులు వెంకటసుబ్బయ్య అధ్యక్షత వహించగా.. ముఖ్య అతిథులుగా సీనియర్ అడ్వకేట్, బార్ అసోసియేషన్ కార్యదర్శి గురు ప్రసాద్, కార్యదర్శి పద్మజ లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాకారులకు కళాక్షేత్రం ఇప్పటికీ కళాకారులతో విరాజిల్లుతు ఉందంటే కల్లూరు సుబ్బారావు గొప్పతనం అని పేర్కొన్నారు. అమర్నాథ్ రెడ్డికి ఆత్మీయ సత్కారాన్ని నిర్వహించారు. అనంతరం ప్రదర్శించిన పౌరాణిక నాటకం ఆహుతులను మంత్రముగ్ధులను చేసింది.

## కొంగనపల్లి అంగన్‌వాడిలో
# మాసికా మహోత్సవం

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : గుంతకల్లు మండల పరిధిలోని శనివారం కొంగనపల్లి-1 అంగన్‌వాడి కేంద్రంలో ఐసిడిఎస్ సూపర్‌వైజర్‌బి పుష్ప ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాసికా మహోత్సవం మే 21వ తేదీన మొదలై 28 తేదీతో ముగుస్తుందని, మాసిక మహోత్సవం అనేది అమృత మోహన్ మరియు నిశాంత్ బంగేరా స్థాపించిన మ్యూస్ అనే సంస్థ ద్వారా పిరియడ్ ఆఫ్ షేరింగ్ యొక్క ఆలోచన, అనాదిగా మన సమాజంలో కొనసాగుతున్న మూసా పద్ధతులను తొలగించడమే ఈ మహోత్సవ ప్రధాన లక్ష్యం అని అన్నారు. కౌమార దశ బాలికలకు రుతుస్రావం, ఋతుచక్రం సమయంలో తీసుకోవలసిన శుభ్రతపై అవగాహన కల్పించారు. బాలికలు తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని రేపటి తరానికి వెలుగునిచ్చే ఆడపిల్లలను సమాజంలో బ్రతకనిద్దామని, బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. అంతేకాక బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాలికలు బాల్యవివాహాలు చేసుకోకూడదని తెలిపారు. ఎక్కడైనా బాల్యవివాహాలు జరిగితే 1098కి ఫోన్ చేసి తెలియజేయాలని, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు.



## వేసవి శిక్షణ శిబిరాల్లో భాగంగా
# నీతి కథల బోధన

గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ : అనంతపురం జిల్లా గుంతకల్లు శాఖ గ్రంథాలయం నందు వేసవి శిక్షణ శిబిరాలు 10వ రోజు గ్రంథాలయాధికారి పి కమ్మన్న ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. శనివారం 10వ రోజు శిక్షణలో భాగంగా శిక్షకులు, సి ఆర్ పి రఘుకుమార్, ఈశ్వర్, పాల్గొన్నారు. వీరు విద్యార్థులకు గణితము, నీతి కథలు బోధించారు. డాన్స్ మాస్టర్ రమేష్ ద్వారా పిల్లలకు డాన్స్ లో మెలకువలు నేర్పించడం జరిగింది. పిల్లల ఉత్సాహం కోసం క్యారం బోర్డు ఆడించడమైనది. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది సహ గ్రంథాలయ అధికారిని ఎమ్ హేమలత, సి రాము రికార్డ్ అసిస్టెంట్ మరియు పాఠకులు పాల్గొన్నారు.



# బెలుగుప్పలో మాసికా మహోత్సవాలు



బెలుగుప్ప, మేజర్ న్యూస్ : మాసికా మహోత్సవం మే 21వ తేదీన మొదలై 28 తేదీతో ముగుస్తుందని అందులో భాగంగా శనివారం బెలుగుప్ప గ్రామంలో అంగన్వాడి2 కేంద్రంలో మాసికా మహోత్సవ వేడుకలను నిర్వహించడం జరిగింది. అనంతరం ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సురేఖ మాట్లాడుతూ మాసిక మహోత్సవం అనేది అమృత మోహన్ మరియు నిశాంత్ బంగేరా స్థాపించిన మ్యూస్ అనే సంస్థ ద్వారా పిరియడ్ ఆఫ్ షేరింగ్ యొక్క ఆలోచన అనాదిగా మన సమాజంలో కొనసాగుతున్న మూసా పద్ధతులను తొలగించడమే ఈ మహోత్సవ ప్రధాన లక్ష్యం అని అన్నారు. కౌమార దశ బాలికలకు రుతుస్రావం, ఋతుచక్రం సమయంలో తీసుకోవలసిన శుభ్రతపై అవగాహన కల్పించారు. బాలికలు తప్పకుండా పౌష్టికాహారం తీసుకోవాలని రేపటి తరానికి వెలుగునిచ్చే ఆడపిల్లలను సమాజంలో బ్రతకనిద్దామని, బాలికలు వ్యక్తిగత పరిశుభ్రత పాటించి ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి అన్నారు. అంతేకాక బాల్య వివాహాలు చట్టరీత్యా నేరమని బాలికలు బాల్యవివాహాలు చేసుకోకూడ దని బాలికలకు సూపర్వైజర్ జి. సురేఖ తెలిపారు. ఈ కార్యక్రమంలో బెలుగుప్ప 2 అంగన్వాడి కార్యకర్తలు, అంగన్వాడి సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అన్నా.. ఎవరు గెలుస్తారో చెప్పన్నా!!

›› మొదటి పేజీ తరువాయి

ఎన్డీఏ కూటమి (టిడిపి జనసేన బిజెపి) వైసిపి మధ్య పోరు నడుస్తోంది. ఈ పోటీ నువ్వా నేనా అన్న రీతిలో కాకుండా ఏకపక్షంగా జరిగిందనే వాదన కూడా ప్రజల నుంచి వ్యక్తమవుతోంది. బూత్ స్థాయి నుంచి గ్రామం మండల స్థాయి వరకు పోలైన ఓట్ల లెక్కలతో ఏ పార్టీకి ఎన్ని ఓట్లు వస్తాయి స్వతంత్రుల బెడద ఎంత. ఎవరి పాలిట శాపంగా మారనుంది. ఇవే ప్రశ్నలు ఆయా పార్టీల నాయకులను వేధిస్తున్నాయి. ఓ ప్రధాన పార్టీ అభ్యర్థి అయితే మెజార్టీ ఎందుకులే గెలిస్తే చాలు అన్న భావనలోకి వచ్చేసారు. ఏ పార్టీకి చెందిన నాయకులైతే కార్యకర్తల్లో నైరాస్యం అలుముకోకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకున్నారు. గెలిచేది మనమే అంటూ భరోసా నింపే ప్రయత్నం చేస్తున్నారు. అయితే అంతర్గతంగా మాత్రం టెన్షన్ గురవుతూ రోజులు లెక్క పెడుతున్నారు. అయితే క్షేత్రస్థాయిలో అందుకు భిన్నంగా ఉన్న పరిస్థితులను గుర్తించిన కార్యకర్తలు మాత్రం మూగనోము పట్టేశారు. సర్వేలు చేయించుకునేది మనమే అయితే అవతల పార్టీ వాళ్ళు ఎలా గెలుస్తారని వాదనలు వారిలో ఉన్నాయి.

### సర్వేలను నమ్మాలా వద్దా?....

సొంతంగా గాని ఇతరుల సర్వేలను కానీ నమ్మాలా వద్దా అన్న చర్చ సర్వత్ర జరుగుతోంది. పోలింగ్ ముగిసిన తర్వాత పలువురు అభ్యర్థులు ప్రజలకు కంటికి కనిపించకుండా వెళ్ళిపోయారు. మూడు నాలుగు రోజుల పాటు విశ్రాంతి తీసుకున్నారని అనుకుందాం... ఆ తర్వాత కూడా కొందరు అభ్యర్థులు ఆయా నియోజకవర్గాల్లో ప్రజల మోహం చూడని పరిస్థితి ఉంది. మరికొందరు అభ్యర్థులు అయితే దేవుడు పై భారం వేసి గుళ్ళు గోపురాలు చుట్టూ తిరిగేస్తున్నారు. మరికొందరు అభ్యర్థులకు ఇప్పటికే ఆయా నియోజకవర్గాల్లో స్థానిక నాయకులు గెలుపు మీదేనట్టు సన్మానాలు చేసేవారు కూడా లేకపోలేదు. కాస్త రిలాక్స్ అయి మళ్ళ ప్రజల కష్టసుఖాలను తెలుసుకునే పనిలో కొందరు అభ్యర్థులు పడిపోయారు. ప్రధాన పార్టీల అభ్యర్థుల గెలుపుపై పైకి ధీమా వ్యక్తం చేస్తున్న లోలోపల ఫలితం ఎలా వస్తుం దోనన్న మదన పడుతుంటే ఆయా పార్టీల నాయకులు కార్యకర్తలు అనుచనం టెన్షన్తో గడుపుతున్నారు. గుమ్మనంగా ఓట్లు వేసిన ఓటర్లు మాత్రం వారి వారి పనుల్లో ఉంటూ బిజీగా గడుపుతున్నారు. ఈసారి ఎన్నికల్లో ఎవరు గెలుస్తారని అని ఎవరినైనా ప్రశ్నిస్తే సర్వేజనా.... అంటూ ముక్తసరి సెలవిస్తున్నారు.

### రోజుకో విశ్లేషణ....

ఏ నోట విన్నా ఏ హోటల్లో విచారించినా... రోజుకో విశ్లేషణ... పూటకో వ్యాఖ్యానం. పాత సర్వేలనే కొత్త ప్రచారం చేసే యూట్యూబర్లు క్షేత్రస్థాయిలో జరిగిందేమిటో కనీస అవగాహన లేకుండా చర్చ వేదికలు ఒక పార్టీ అధినేత మాటలను అనుకూల ప్రతికూల అంశాలను మార్చేసి ప్రజలను అయోమయానికి పడేస్తున్న విశ్లేషకులు ఎందరో ఉన్నారు. ఓట్ల లెక్కింపు తేదీ దగ్గర పడుతున్న వేళ ఓటర్లు మాత్రం అసహనం వ్యక్తం చేస్తున్నారు దాము ఎంతో నమ్మకంతో వేసిన ఓటును ఫలానా పార్టీకే వేసినట్లు ఎక్కడ ఉండే వ్యక్తులు నిర్ధారిస్తూ విశ్లేషణ చేస్తున్న తీరును కొందరు ఓటర్లు సహించలేకపోతున్నారు. మారుమూల గ్రామాల్లో ఎక్కడ చూసినా ఇప్పుడు ఓటర్ల చర్చ ఎంత సర్వేలు విశ్లేషణ పైనే సాగుతోంది. గ్రామాల్లో బూత్‌ల వారీగా పోలింగ్ సరళిని అనుసరించి అన్ని పార్టీల నాయకులు తమ ఓట్లు సంఖ్యను లెక్కేసుకుంటున్నారు. ఇది ఎప్పుడు జరిగేదే. కొంచెం అటు ఇటుగా ఈ లెక్కలు సరితూగడం పల్లెల్లో సర్వసాధారణమే. దీని ప్రకారం మండల నియోజకవర్గంలో తమ ఓట్లను పార్టీలు లెక్కేసుకొని గెలుపోవటములను నిర్ధారించుకుంటు న్నారు. ఓటమి తప్పదని కొందరికి తెలిసిన పార్టీ కూడా తమదే గెలుపొని పైకి చెబుతున్న ఆ మాటల్లో కొంత సందిగ్ధత ఇట్టే కని పెట్టవచ్చు. ఈ విధంగా క్షేత్రస్థాయిలో పరిస్థితి అందిన వేసి గతంలో సర్వేలు బయటికి వచ్చేవి. ఇప్పుడు ఆ పరిస్థితి లేదు స్వచ్ఛంద సర్వేలు పార్టీలు చేయించుకుంటున్న సర్వేలు జనాన్ని అయోమయంలో పడేస్తున్నాయి. అందుకు ఓటర్లు కూడా తమకు ఎవరికి ఓటు వేశాము చెప్పడానికి అనాశక్తి చూపడం వల్ల సర్వేలు కూడా కొంతమేర తారుమారయ్యే పరిస్థితి కూడా ఇక్కడ స్పష్టంగా కనిపిస్తోంది. అందుకే మమ్మల్ని లెక్కలోకి తీసుకోకుండా ఎక్కడో కూర్చుని మీ లెక్కలు ఏమిటంటూ ఓటర్ల మండిపడుతున్నారు.

### అంతర్మథనంలో ఓటర్లు....

ఓటర్లు కూడా ఏ పార్టీ గెలుస్తుందో ఈ అభ్యర్థి గెలుస్తాడు అన్న అంతర్మథనంలో ఉన్నారు. ఎన్నికలకు ముందు ఒకలా విజయాలను విశ్లేషించిన వారు పోలింగ్ అనంతరం మరోలా లెక్కలు చెబుతున్నారు. నాయకుల మాట మీదే ఆధారపడి సీనియర్లు సైతం విశ్లేషణలు వ్యాఖ్యానాలు చేయడంపై ఓటర్లు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. అధికార పార్టీ అధినేత తాము భారీ విజయాన్ని సాధించబోతున్నామని తాజాగా ప్రకటించిన సంగతి తెలిసిందే. తాముఅధికారంలోకి వస్తామని కూటమి నాయకులు గతంలోని వ్యాఖ్యానించారు. వీరిద్దరి ప్రకటన పైన ఓటర్లలో గందరగోళానికి దారితీస్తోంది. పార్టీ నాయ కత్వం గతానికి మించి భారీ విజయాన్ని సాధిస్తాం అంటుంటే ప్రత్యర్థి పార్టీ నాయకత్వం మౌనం వహించడం వెనుక ఆంతర్యమేమటో అర్థం కాలేదంటూ కొందరు విశ్లేషించిన తీరుపై ఓటర్ల ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎవరు ఎవరికి ఓటు వేశారన్న అంశాన్ని తెలుసుకోకుండా జరుగుతున్న విశ్లేషణలు కేవలం కొందరిని సంతృప్తి పరచడం అందుకేనన్న అభిప్రాయం పలువురు ఓటర్లు వ్యక్తం చేస్తున్నారు.

# విద్యార్థుల సమస్యలను ఏ మాత్రం పట్టించుకోరా?

### గుంతకల్లు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ మస్తాన్ రావు మనకు అవసరమా?

గుంతకల్లు రూరల్, మేజర్ న్యూస్ : గుంతకల్లు పట్టణం స్థానిక విద్యాలయాల్లో చదువుతున్న తమ పిల్లల కోసం తమ పిల్లల సర్టిఫికెట్లు కులం సంబంధించిన, ఎస్సీ ఉంటే ఓసి, ఓసి ఉంటే ఎస్సీ, స్కూళ్లలో ఎంట్రీ చేసి ఉంటే, మా పిల్లోడు ఎస్సి, ఓసి అని ఎలా ఎంటర్ చేశారు సార్ అని విద్యార్థుల తల్లిదండ్రులు గుంతకల్లు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ మస్తాన్‌రావును ప్రశ్నించగా అందుకు అతను నాకు మండలంలో 94 స్కూలు ఉన్నాయి, ప్రతి స్కూల్ ని నేను చెక్ చేయలేను, మీ స్కూల్లో వాళ్ళు ఇచ్చిన రిపోర్ట్ నాకు ముఖ్యం, అసలు మీరు నాకు ఫోన్ చేసిన అవసరమే లేదని, నేను పనీపాట లేని అధికారిని కాదని, మాకు చాలా పనులు ఉన్నాయని, దయచేసి మా సమయాన్ని వృథా చేయకండని అతను సమాధానం చెబుతున్నాడని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోయారు. సరే వృత్తి ధర్మాన్ని పాటిస్తున్నాడంటే ప్రజలు సంతోషిస్తారు, ఆయన సమయం ప్రజల విద్యార్థుల తల్లిదండ్రుల, సమస్యలు విన్ననంత టైం కూడా అతనికి లేదంటే, అతను మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్ అయ్యారు, అతను తన కర్తవ్యాన్ని మరచి, విద్యార్థుల తల్లిదండ్రులు ఫోన్ చేస్తే, విసుగుగుండమే కాకుండా చిన్న చిన్న పొరపాట్లు జరుగుతాయవి మీరే సరిదిద్దుకోవాలని బదులు సమాధానం చెబుతారు, చిన్న చిన్నవి అయితే పరవాలేదు, సరిదిద్దుకోవాలి కానీ ఎస్సీ విద్యార్థికి ఓసి అని, ఓసి విద్యార్థికి ఎస్సీ అని గవర్నమెంట్ లాగిన్ లో ఎంటర్ చేస్తే, ఇది చిన్న పొరపాటా, తెలిసి చదువు సందెలు ఉన్న వ్యక్తులకు ఫోన్ చేస్తేనే గౌరవనీయులు ఎంఈఓ, ఈ విధంగా సమాధానం చెప్తారు, చదువు సంధ్య లేని వారి పిల్లల పరిస్థితి ఎలా ఉంటుంది, అసలు పొరపాటు ఎలా జరుగుతుంది, విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్న గుంతకల్లు ఎడ్యుకేషన్ ఆఫీసర్ ఇది ఏమని ప్రశ్నిస్తే చిన్న చిన్న పొరపాటులు జరుగుతుంటాయని సమాధానం చెప్పడం వారి నిర్లక్ష్యానికి మా పిల్లల భవిష్యత్తు పణంగా పెట్టలేమని, దయచేసి ప్రభుత్వం వారు విద్యార్థుల తల్లిదండ్రులకు గుంతకల్లు ఎంఈఓ ఆఫీస్ నుంచి తగిన న్యాయం చేయవలసిందిగా కోరారు.



మస్తాన్ రావు
గుంతకల్లు మండల ఎడ్యుకేషన్ ఆఫీసర్

# జిల్లాకు ప్రత్యేక పోలీసు అధికారుల నియామకం

### అనంతపురం జిల్లాకు ముగ్గురు అధికారులు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ఓట్ల లెక్కింపు సమయం దగ్గర పడుతున్న నేపథ్యంలో రాష్ట్ర డిజిపి రాష్ట్రంలోని జిల్లాలకు ప్రత్యేక పోలీసు అధికారులను శనివారం నియమించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి ప్రశాంత వాతావరణంలో ఓట్ల లెక్కింపు కార్యక్రమాన్ని చేపట్టేందుకు రాష్ట్రవ్యాప్తంగా 26 జిల్లాలకు 56 మంది ప్రత్యేక పోలీసు అధికారులను నియమిస్తూ రాష్ట్ర డిజిపి శనివారం సాయంత్రం ఉత్తర్వులను జారీ చేశారు. ఇందులో భాగంగా అనంతపురం జిల్లాకు కరీముల్లా షరీఫ్, శ్రీహరి రాజు, విజయ భాస్కర్ రావు లను ప్రత్యేక అధికారులు గా నియమించారు. రాష్ట్రవ్యాప్తంగా ఎన్నికల అనంతరం చోటు చేసుకున్న ఘర్షణలకు పెద్ద ఎత్తున పోలీసు అధికారులే కారణమంటూ విమర్శలు వచ్చిన నేపథ్యంలో రాష్ట్ర పోలీసు శాఖ ప్రశాంత వాతావరణంలో ఎన్నికల కౌంటింగ్ నిర్వహించేందుకు ప్రత్యేక అధికారుల నియామకాన్ని చేపట్టింది. వచ్చేనెల నాలుగవ తేదీన రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాలలో కౌంటింగ్ ప్రక్రియ జరుగుతున్న నేపథ్యంలో ప్రత్యేక అధికారులను నియమించారు. వారు త్వరలోనే ఆయా జిల్లాల పరిధిలో బాధ్యతలను స్వీకరించనున్నారు.



## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో
# వార్డుల పరిశీలన

▸▸ మొదటి పేజీ తరువాయి

పనులు నిర్వహించేందుకు కాంట్రాక్టర్లు ముందుకు రావట్లేదని తెలిపారు. వీటికి సంబంధించి నిధులు విడుదల కావడం లేదని దీంతో ఆయా కాంట్రాక్టర్లు పనులు చేసేందుకు సుముఖత వ్యక్తం చేయడం లేదని తెలిపారు. ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యవసర విభాగాలకు సంబంధించి అవసరమైన అన్ని పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. ఆసుపత్రి వర్గాలు సూచించిన మేరకు పనులను త్వరితిగతిన పూర్తి చేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఐటీ వల్ల జరిగిన పనులను వారు నిశితంగా పరిశీలించారు. ఓపి లో రోగులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. మార్చురీకి సంబంధించి ఎలక్ట్రికల్ పనులు, ఫ్లోరింగ్ పనులు పూర్తి చేసామన్నారు. ఆయా విభాగాలకు సంబంధించిన హెచ్ ఓ డీల విన్నపాల మేరకు వాటిని పూర్తి చేస్తున్నామని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్.ఎం.ఓ లు డాక్టర్ పద్మజ, డాక్టర్ హేమలత, డిఈఈ వెంకట నాయుడు, ఏఈఈ లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి
# అపరిశుభ్రతకు నిలయం

**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ముఖద్వారం వద్ద మురికి కాలువ నిండి రోడ్డుమీదికి నీరు పారుతుండడంతో తీవ్ర అవస్థలు పడ్డారు. మురుగునీరు రోడ్డుపై పారుతుండడంతో తీవ్ర దుర్వాసన వెదజల్లుతోంది. గత కొద్ది నెలలుగా కాలువల పరిస్థితి అధ్వానంగా మారడంతో అవి తీవ్ర దుర్వాసనలను వెదజల్లుతున్నాయి. ఆసుపత్రి ప్రాంగణంలోని వారు పట్టించుకోకపోవడంతో తీవ్ర అసహనాన్ని రోగులు వారి సహాయకులు వ్యక్తం చేస్తున్నారు. ఆసుపత్రి ప్రాంగణంలోనే ఇలాంటి వ్యవహారం ఉండడంతో తీవ్ర అవస్థలు పడుతున్నారు. కథ కొద్ది రోజులుగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో అత్యంత దయనీయంగా పారిశుధ్య పనులు కొనసాగుతున్నాయని తీవ్ర అసంతృప్తిని రోగులు వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని కోరుతున్నారు.

# దర్శనమిచ్చిన నరసింహ స్వామి

▸▸ మొదటి పేజీ తరువాయి



సతీ సమేత స్వామి వారు హనుమంత వాహనంపై భక్తులకు దర్శనమిచ్చారు. హనుమంత వాహనోత్సవం నిర్వహణకు ఉభయ దాత లుగా కీర్తిశేషులు గుర్రం శ్రీరాములు భార్య గుర్రం రంగనాయకమ్మ జ్ఞాపకార్థం వారి కుమారులు గుర్రం సుధాకర్, గుర్రం రవీంద్రనాథ్ (శాంతి, సుధా థియేటర్ యజమాని అనంతపురం) వారి కుటుంబ సభ్యులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో అర్చకులు గుండురావు, సత్య, రామకృష్ణ, సాయి శ్రీనివాస్, ఆలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, రాఘవేంద్ర, దండా వెంకటేశులు, నరసింహులు, నాగేంద్ర సమస్త భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## కార్పొరేట్
# "కాట్" కాంట్రవర్సీ

▸▸ మొదటి పేజీ తరువాయి

అయితే 50 శాతం ఫీజు ముందుగా చెల్లిస్తేనే కాట్ కన్ఫామ్ అంటూ నారాయణ, ఎస్సార్, శ్రీ చైతన్య, ఏ జి ఎస్, రఘు సైనిక్ స్కూల్ తదితర రెసిడెన్సి పాఠశాలలు వసతులకు మించి ఫీజు వసూల్ చేస్తున్నాయని తల్లిదండ్రులు వాపోతున్నారు. ఇదే విషయమై విద్యార్థి సంఘాలు గగ్గోలు పెడుతూ అధికారుల దృష్టికి తీసుకెళ్లిన స్పందించడం లేదంటూ వాపోతున్నారు.

ఒక్కసారిగా అంతేసి మొత్తంలో ఫీజు చెల్లించి కాట్ కన్ఫామ్ చేసుకోవాలంటే తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మెరికల్లాంటి గ్రామీణ ప్రాంత విద్యార్థుల ఆర్థిక వేదన అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారుల ముందు అరణ్య రోదనగా మారింది. కనీసం **జిల్లా కలెక్టర్** అయిన స్పందించి ఆయా ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల హాస్టల్ ఫీజు చెల్లింపునకు విడతలవారీగా అవకాశం కల్పించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నిబంధనలు ఉల్లంఘిస్తున్న ఫీజు రాబందులపై కఠిన చర్యలు తీసుకోవాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

### గ్రామీణ విద్యార్థులకు న్యాయం చేయాలి..



ఉన్నత విద్యను అభ్యసించాలని కలలు కంటూ పట్టణాలు నగరానికి వచ్చే గ్రామీణ ప్రాంత విద్యార్థులకు న్యాయం చేయాల్సిన బాధ్యత విద్యాశాఖ అధికారులపై ఉంది. అధిక ఫీజులు వసూలు చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోకుండా.. కాట్ బుకింగ్ పేరిట ఒకేసారి 50 శాతం ఫీజు చెల్లించాలని డిమాండ్ చేస్తున్న అధికారులు చోద్యం చూస్తుండడం సిగ్గుచేటని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర అధ్యక్షులు గోగుల మూర్తి ఆగ్రహం వ్యక్తం చేశారు.

**గోగుల మూర్తి, విద్యార్థి జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు**

### చేష్టలుడిగి చూస్తున్న విద్యాశాఖ అధికారులు..



విద్యాసంస్థల వసతి గృహాల్లో కాట్ బుక్ చేసుకునేందుకు వేలాది రూపాయలు ముందుగా ఎందుకు చెల్లించాలి. అసలు ఏ నియమ నిబంధనలు ప్రకారం ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు ఆయా విద్యాసంస్థలు వసూలు చేస్తున్నాయి. విడతల వారీగా చెల్లించే అవకాశం ఉన్న ముందస్తుగానే చెల్లించమని డిమాండ్ చేస్తున్న విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాల్సిన అనంతపురం జిల్లా విద్యాశాఖ అధికారులు చేష్టలుడికి చూస్తుండడం పట్ల అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని అఖిలభారత విద్యార్థి బ్లాక్ జిల్లా కార్యదర్శి పాపిరెడ్డిపల్లి పృథ్వి అన్నారు.

**పృథ్వీ, ఏఐఎస్బి జిల్లా కార్యదర్శి**

## ఓట్ల లెక్కింపు కోసం
# పకడ్బందీ చర్యలు...

- ⏮ పటిష్ట భద్రత ఏర్పాట్లు...
- ⏮ స్ట్రాంగ్ రూమ్ లను పరిశీలించిన జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ
- ⏮ నియోజకవర్గాలుగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలి
- ⏮ జిల్లా కలెక్టర్ పి అరుణ్ బాబు

**హిందూపురం/ లేపాక్షి మేజర్ న్యూస్:** ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలకు అనుగుణంగా సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపుకోసం పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని సంబంధిత అధికారులను జిల్లా ఎన్నికల అధికారి, జిల్లా కలెక్టర్ అరుణ బాబు ఆదేశించారు. శనివారం లేపాక్షి లోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల ,బిట్ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్ లను, కౌంటింగ్ కేంద్రాలను, భద్రతాచర్యలను కలెక్టర్ పి అరుణ్ బాబు, ఎస్పీ మాధవరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓట్ల లెక్కింపుకోసం ఏర్పాట్లు అన్నీ ముందస్తుగానే పూర్తిచేయాలన్నారు. కౌంటింగ్ కేంద్రంలోకి అధికారులు, అభ్యర్థులు, వారి ఏజెంట్లు వెళ్లేందుకు బారికేడ్లు ఏర్పాటు చేయాలన్నారు. ఓట్ల లెక్కింపు కోసం చేపట్టవలసిన ఏర్పాట్లన్నీ సంబంధిత రిటర్నింగ్ అధికారులు పర్యవేక్షిస్తూ త్వరితగతిన పూర్తిచేసేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కౌంటింగ్ హాలులోకి సెల్ ఫోన్స్, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్స్ వంటివి అనుమతించబడవన్నారు. గుర్తింపు కార్డు లేకుండా ఎవరినీ అనుమతించరాదన్నారు. కౌంటింగ్ సిబ్బంది ఏర్పాట్లకు సంబందించి ప్రత్యేక ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం ఆయా నియోజకవర్గాల కౌంటింగ్ హాళ్లను కలెక్టర్ పరిశీలించి పలు సూచనలు



చేశారు.కంట్రోల్ రూమ్ ను తనిఖీచేసి ఈవిఎంల భద్రతను పరిశీలించారు. లేపాక్షి గురుకుల పాఠశాల నందు డార్మెంటు బ్లాక్ నందు మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. పోస్టల్ బ్యాలెట్ కు సంబంధించిన టేబుల్సు పరిశీలించి సంబంధిత అధికారులకు ప్రత్యేక సూచనలు చేశారు. బిట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఆవరణలో మీడియా కేంద్రాన్ని ఏర్పాటు చేయాలని సంబంధిత రిటర్నింగ్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ సాధారణ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియను నిర్వహించేందుకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టడం చేయాలన్నారు. స్ట్రాంగ్ రూముల వద్ద మూడంచెల భద్రత ఏర్పాటు చేయడం జరిగిందని, కౌంటింగ్ కోసం కూడా కట్టుదిట్టమైన భద్రతా చర్యలు చేపట్టాలన్నారు. బిట్ కళాశాల, లేపా గురుకుల పాఠశాల ప్రధాన ద్వారం వద్ద బందోబస్తు పటిష్టంగా కొనసాగించాలని, 24/7 బందోబస్తు నిర్వహించాలన్నారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలకు తావివ్వకుండా బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. కౌంటింగ్ కోసం భద్రత, బ్యారికేడింగ్ ఏర్పాట్లు ముందస్తుగానే పూర్తిచేయాలని, నిరంతరం నిఘా ఉంచాలన్నారు. కౌంటింగ్ ప్రశాంతంగా నిర్వహించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ ఓ పి కొండయ్య, ఆర్వోలు పుట్టపర్తి భాగ్యరేఖ, ధర్మవరం వెంకట శివ సాయి రెడ్డి, మడకశిర గౌరీ శంకర్, డీఎస్పీలు, నియోజకవర్గ సహాయ ఎన్నికల అధికారులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## పెన్నహోబిలంలో పారిశుద్ధ్యం
# మెరుగుకు చర్యలు

**ఉరవకొండ, మేజర్ న్యూస్ :**

శ్రీ లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరించుకొని ఆలయ పరిసరాను భక్తులు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఎక్కడా వృదా నీటి నిల్వలు లేకుండా, ప్లాస్టిక్ తదితర వ్యర్థాలను ఎక్కడ పడితే అక్కడ వేయకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని పంచాయితీ కార్యదర్శులు రాగవెంద్ర , రమణ కుమార్ తెలిపారు. ఇంచార్జ్ ఎం పి డి ఓ చంద్రమౌళి ఆదేశాల మేరకు శనివారం వారు ఆలయ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుకు చర్యలు చేపట్టారు .ఆలయ మాడ వీధుల రహదారి వెంబడి పేరుకుపోయిన చెత్తా చెదారం, ప్లాస్టిక్ వ్యర్థాలను పారిశుద్ధ సిబ్బంది చేత తొలగింపు పనులు చేపట్టారు.ఆలయ పరిసరాల్లో ఎక్కడా వృధా నీటి నిల్వలు లేకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించారు.అవసరమైన చోట బ్లీచింగ్ పౌడర్ , క్రిమిసంహా రిక



మందులను పిచికారి చేయించారు.ఆలయ పరిసరాల్లో అక్కడక్కడ ఉన్న నీటి ట్యాంకుల వద్ద నీటిని వృధా చేయకుండా భక్తులు సహకరించాలని కోరారు.ఖాళీ సీసాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు రోడ్ల పై వేయకుండా అవసరమైన జాగ్రత్తలు పాటించాలని దుకాణాల యజమానులకు సూచించారు. వృధా నీరు ,అనవసర వ్యర్థాలను పరిసర ప్రాంతంలో వేసి భక్తులకు ఇబ్బందులు కలగచేయరాదని తెలిపారు. ఈ కార్యక్రమం లో మేస్రీ లక్ష్మీనారాయణ పారిశుద్ధ్య కార్మికులు పాల్గొన్నారు.



## కేంద్ర సాయుధ బలగాల ఫ్లాగ్ మార్చ్

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : జిల్లా ఎస్పీ గౌతమి శాలి ఆదేశాలతో అనంతపురం ఒన్ టౌన్ పోలీసు స్టేషన్ పరిధిలో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ప్రధాన రహదారులు, కూడళ్లతో పాటు సమస్యాత్మక కాలనీలు, ప్రాంతాలలో కొనసాగిన కవాతు నిర్వహించారు. ఏవైనా సమస్యలుంటే ఆయా స్థానిక పోలీసుల దృష్టికి తీసికెళ్లి చట్టబద్ధంగా పరిష్కరించుకోవాలని పిలుపు ఇచ్చారు.

గొడవలు, అల్లర్లు జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కేంద్రంలోని నేతాజీ నగర్ , శారదానగర్, సూపర్ స్పెషాల్టీ హాస్పిటల్ ఏరియా, ఎల్ ఐ సి కాలనీ, చిన్మయ నగర్, బైరవ నగర్ లలో కొనసాగింది. అనంతపురం ఒన్ టౌన్ సి.ఐ రెడ్డెప్ప, నారాయణరెడ్డి, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ సి.ఐ లు ఖలీల్ అహ్మద్, విజయకుమార్ , ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ బలగాలు మరియు నగర పోలీసు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా రంగనాథ స్వామి ఉత్సవాలు..



అగళి మేజర్ న్యూస్ మండల పరిధిలోని ఆలూడి గ్రామంలో రంగనాథ స్వామి ఉత్సవాలు శనివారం గ్రామస్తులు ఘనంగా జరుపుకున్నారు. కర్ణాటకలోని గిడగనహళ్లి గ్రామంలో కొలువై ఉన్న శ్రీ రంగనాథ స్వామిని పల్లకిలో ఉంచి మేళ తాళాల నడుమ అంగరంగ వైభవంగా ఊరేగింపుగా గ్రామస్తులు ఆలుడీ గ్రామానికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకాలు అర్చనలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నసంతర్పణ కార్యక్రమాన్ని గ్రామస్తులు నిర్వహించారు. ఈ ఉత్సవాల్లో గాజులు తిను బండారాలు విక్రయించే దుకాణాలతో గ్రామం అంతా సందడిగా నెలకొంది.

## ముగిసిన ఉచిత కంప్యూటర్ శిక్షణ

చిలమత్తూరు, మేజర్ న్యూస్ : చిలమత్తూరు మండల కేంద్రంలోని ప్రముఖ పాఠశాల శ్రీ సాయి విద్యానికేతన్ మరియు మిథున్ టెక్నాలజీస్ ఆధ్వర్యంలో వేసవి సెలవుల్లో నిర్వహించిన ఉచిత కంప్యూటర్ శిక్షణకు భారీ స్పందన లభించిందని, మండల కేంద్రంలోని విద్యార్థులు దాదాపు 480 మంది వరకు ఉచితంగా శిక్షణ తీసుకున్నట్టు మిథున్ టెక్నాలజీస్ అధినేత భాస్కర్ రెడ్డి, బాలాజీ రెడ్డి మరియు ఎస్ఎస్వైవిఎన్ స్కూల్ హెడ్ మాస్టర్ నరసింహారెడ్డి తెలిపారు. ఉచిత కంప్యూటర్ శిక్షణ తీసుకున్న విద్యార్థులు మాట్లాడుతూ ప్రముఖ సాఫ్ట్వేర్ కోచింగ్ నిర్వాహకులు బాలాజీ రెడ్డి మరియు భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో అత్యాధునిక టెక్నాలజీతో క్లాసులు మరియు కంప్యూటర్ శిక్షణ ఇచ్చారని వారు సంతోషం వ్యక్తం చేశారు. సాఫ్ట్వేర్ ఉద్యోగంలో లక్షలు జీతాలు తీసుకుంటూ స్థిరపడిన భాస్కర్ రెడ్డి మరియు బాలాజీ రెడ్డి వారు గ్రామీణ ప్రాంతంలోని నిరుపేద విద్యార్థిని విద్యార్థులు అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని విద్యార్థులు తెలిపారు. ఉచిత కంప్యూటర్ శిక్షణ ముగిసిన సందర్భంగా మిథున్ టెక్నాలజీస్ అధినేత భాస్కర్ రెడ్డి , బాలాజీ రెడ్డి మాట్లాడుతూ ఉచిత కంప్యూటర్ శిక్షణ ఇచ్చిన సమయంలో వారాంతపు పరీక్షలు నిర్వహించి ప్రతిభ కనబరిచిన విద్యార్థిని, విద్యార్థులకు సర్టిఫికెట్స్ , బహుమతులు ఇచ్చినట్లు తెలిపారు.



# కదిరిలో తీవ్రమవుతున్న ట్రాఫిక్ సమస్య..!

**– కూడళ్లలో కనిపించని పోలీస్ సిబ్బంది – కోనేరు వద్ద ట్రాఫిక్ సమస్య ఇబ్బందులు పడ్డ స్వామి వారి భక్తులు**



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పట్టణం రోజురోజుకు అభివృద్ధి చెందడంతో పాటు ఆ విధంగానే ట్రాఫిక్ సమస్య కూడా తీవ్రమవుతోంది. ప్రధానంగా ఉదయం సాయంత్రం వేళల్లో ఈ ట్రాఫిక్ సమస్య విపరీతంగా నెలకొంటుంది. కదిరి పరిసర మండలాలకు చెందిన ప్రజలు తమ అవసరాలపై ద్విచక్ర వాహనాలు ఆటోలో ప్రతినిత్యం వస్తుంటారు. ఈ కారణంగా వాహనాలు రాకపో కలు కారణంగా సమస్య నెలకొంది. ముఖ్యంగా శనివారం అయితే పట్టణంలోని శ్రీమద్ కదిరి లక్ష్మీనరసింహస్వామి దర్శించుకోవడానికి కర్ణాటక నుంచి అధిక సంఖ్యలో భక్తులు తరలివస్తారు. భక్తులు పట్టణంలోకి రాకము నుపే హిందూపురం రోడ్డులోని ట్రాఫిక్ సమస్య తీవ్రంగా నెలకొంటుంది. కోనేరు సమీపంలోకి వాహనాలు రాగానే ఈ సమస్య మరింతగా నెలకొంది. అలాగే పట్టణంలోని హిందూపురం సర్కిల్, జివిమాను కూడలి , అంబేద్కర్ సర్కిల్, ఇక్బాల్ సర్కిల్ నందు ఆటోలు ద్విచక్ర వాహనాలు రోడ్లపైనే ఎక్కువ సమయం ఆపివేయడం కారణంగా ట్రాఫిక్ సమస్య నెలకొంటుంది. సమస్య నెలకొన్న పరిష్కారానికి చర్యలు చేపట్టే హోంగార్డులు కానీ పోలీస్ సిబ్బంది కానీ ఇక్కడ కనిపించడం లేదు. కారణంగా వాహనదా రులు రోడ్లపైని వాహనాలను ఆపివేసిన ప్రజలు ట్రాఫిక్ సమస్య కారణంగా ఇబ్బందు లు ఎదుర్కొం టున్నారు. ఎంతమంది పోలీస్ సిబ్బంది ఉన్నా కూడా ఈ సమస్యని పరిష్కరించే వారే లేరా అంటూ పట్టణ వాసులు పెద్ద వివరిస్తున్నారు. ముఖ్యంగా హిందూ పురం క్రాస్, కోనేరు ప్రాంతంలో వాహన రద్దీ కారణంగా సమస్య నెలకొం టుంది. పట్టణ సీఐ, డిఎస్పి అయిన స్పం దించి ఈ సమస్య పరిష్కారానికి చర్యలు చేపట్టాలని పట్టణవాసులతో పాటు స్వామివారి భక్తులు డిమాండ్ చేస్తున్నారు.

# మామిడిని కొనేవారు కరువు

**– ఓవైపు ధర ఎక్కువ.. – కొనుగోలు చేసేందుకు మొగ్గుచూపుని ప్రజలు**



కదిరి, మేజర్ న్యూస్: ప్రతి ఒక్కరూ ఇష్టంగా తిని మామిడి పండ్లు.. నేడు మామిడి పండ్లను కొనుగోలు చేయాలంటేనే ప్రజలు ఓకింతగా ఆలోచిస్తూ కొనుగోలు చేయడానికి ఇష్టపడడం లేదు. ఓవైపు మామిడిపంట సక్రమంగా రాలేదు. పెట్టుబడులు పెట్టిన రైతులు మామిడికా యలను అమాంతం పెంచేశారు. ఈ కారణంగా మామిడి పండ్లను పట్టణంలో కొనేవారు కరువ య్యారు. మామిడి పండ్లు అంటే ముసలి వారితో సహా ఎంతో ఇష్టంగా తినడం జరుగుతుంది. ప్రస్తు తం కిలో 100 పలుకు తోంది. గతంలో అదే వంద రూపాయలకు మూడు కిలోలు వచ్చే వి. నేడు కిలోనే వంద రూపాయలు. పట్టణంలో తోపు దుబండ్లపై మామిడికా యలు విక్రయిస్తున్న వ్యాపారులు కొనేవారు లేక డీలా పడుతు న్నారు. కనీసం రోజుకి 20 కిలోలు కాయలు విక్రయించ లేకపోతున్నామని పలువురు వ్యాపారులు వాపోతు న్నారు. అంతేకాకుండా మధుమేహ పేషెంట్లు ఎక్కువ కావడంతో మామిడి కాయలు తినేవారు మరింతగా తగ్గిపోయారు. కొందరు రైతులు కాయలు పక్వానికి రాకనే రసాయన మందులు వాడి కాయల విక్రయి స్తున్నాడంతో మామిడి పండ్లను తింటే ఆరోగ్య సమస్యలు వస్తాయన్న భయం మరోవైపు పట్టణవాసంలో నెలకొంది.

ఈ కారణం చేత కూడా మామిడి నీ కొనుగోలు చేసేవారు తగ్గిపోయారు. వ్యాపారుల సైతం తమకు గిట్టుబాటు అయితే తక్కువ ధర కే పండ్లను విక్రయిస్తా మని మాకే అధిక ధరలకు రైతులు విక్రయించడం వల్ల తాము సైతం ఏం చేయలేక ఎక్కువ ధరకే అమ్మాల్సి వస్తుందని వాపోతున్నారు. ఏది ఏమైనా మామిడి పండ్లను కొనుగోలు చేయడానికి పట్టణ కొనుగోలుకు అయిష్టత చూపుతున్నారు.

# మండల వ్యాప్తంగా అప్రకటిత విద్యుత్ కోతలు

**– ఇబ్బందులు ఎదుర్కొన్న మండల ప్రజలు**

ముదిగుబ్బ, మేజర్ న్యూస్: మండల వ్యాప్తంగా శనివారం ఉదయం 10 నుండి సాయంకాలం 6 గంటల వరకు అప్రక టిత విద్యుత్ కోత విధించడంతో ఉక్క పోతకు వృద్ధులు, చిన్నారులు, విద్యుత్ ఆధారిత చేతివృత్తుల వారు, చిరు వ్యాపా రులు తీవ్ర ఇబ్బందుల పాలయ్యారు. విద్యుత్ సబ్ స్టేషన్లకు సరఫరా అయ్యే మెయిన్ లైన్ లో ఏదేని అవాంతరం ఏర్పడిన, విద్యుత్ లైన్లు నవీకరించిన, సబ్ స్టేషన్ లో మర మ్మత్తులు చేపట్టిన, అదనపు సామర్థ్యపు ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్నా, విద్యుత్ సరఫరా లోపాలు ఉన్న, విద్యుత్ సరఫరా నిలిపివే యాల్సిన పరిస్థితి నెలకొన్న సంబంధిత అధికారులు ప్రజలకు, వినియోగదారులకు ముందస్తు సమాచారం ఇవ్వడం ఆనవాయితీ. కాగా శనివారం సుమా రు 10 గంటల పైగా మండల వ్యాప్తంగా విద్యుత్ సరఫరాను ఆపివేసిన సంబంధిత అధికారులు ఎటు వంటి సమాచారం ఇవ్వకపోవడం వారి నిర్లక్ష్య వైఖరిని చాటుతోందని పలువురు ఆగ్రహం వ్యక్తం చేశారు. వేస విలో అప్రకటిత విద్యు త్ కోతలతో ఇబ్బం దులు ఎదుర్కొన్న ప్రజలు ప్రస్తుతం వర్షాకాలంలో సైతం అప్రకటిత విద్యుత్ కోతలకు గురికావడం దారుణం అన్నారు. కొద్దిపాటి చినుకులు పడ్డ, గాలులు వీచిన వర్షాకాలంలో మరింత అప్రకటిత విద్యుత్ కోతలు కు గురికావా ల్సి వస్తుందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. కొద్దిపాటి వర్షం పడినా, గాలులు వీచిన విద్యుత్ సరఫరా ఆపివేయడం జరుగుతోంది. విద్యుత్ సరఫరా గురించి సంబంధిత అధికారుల నుండి సమాచారం పొందడానికి ఫోన్లు చేసిన స్పందన లేదు. ప్రభుత్వం రైతాంగ అవసరాలకు, విద్యుత్ వినియోగదారులకు నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయడానికి అదనపు విద్యుత్ సబ్స్టేషన్ల ఏర్పాటు, అదనపు సామర్థ్యం కలిగిన ట్రాన్స్ఫార్మర్లు ఏర్పాటు చేస్తున్న సంబంధిత అధికారుల నిర్లక్ష్యం కారణంగా ప్రభుత్వం ఆశించిన ఫలితం అందకుండా పోతుంది అని అన్నా రు. రానున్న వర్షా కాలంలో విద్యుత్ సరఫరా నిరంతరంగా సాగేలా ఉన్నతాధికా రులు చర్యలు తీసు కోవాలని కోరారు. విద్యుత్ సరఫరా అధిక సమయం ఆపి వేసి పరిస్థితి నెలకొన్న ముందస్తు సమాచారం ఇచ్చినా ప్రత్యా మ్నాయ ఏర్పాటు చేసుకుంటామని వారు తెలిపారు.

# ఓట్లలెక్కింపు సజావుగా కొనసాగేందుకు మాక్ డ్రిల్

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ధర్మవరం నియోజకవర్గంలో మే 13వ తేదీన ఎన్నికలు సజావుగా జరిగాయి. ఇందులో భాగంగా జూన్ 4వ తేదీన ఎన్నికల ఫలితాలు రానున్న ఎస్పీ మాధవరెడ్డి ఆదేశాల మేరకు ధర్మవరం డిఎస్పి శ్రీనివాసులు ఆధ్వర్యంలో ధర్మవరంసబ్ డివిజన్ లోని సిఎల్ఎస్, ఎస్ ఎల్ ఎస్, సిబ్బంది అంతా కలిసి కాలేజీ సర్కిల్ నందు మాక్ డ్రిల్లును నిర్వహించారు. మాక్ డ్రిల్ తోపాటు ఎలక్షన్ కోడ్ 144 సెక్షన్ అమలుపై కూడా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీఎస్పీ శ్రీనివాసులు మాట్లాడుతూ ఎన్నికల ఫలితాల తర్వాత వివిధ రాజకీయ పార్టీ నాయకులు అల్లర్లను ఏ విధంగా ఎదుర్కోవాలి, ఎక్కడా ఎటువంటి గొడవలు జరగకుండా ఎదుర్కొనే పద్ధతి, ప్రశాంతమైన ఎన్నికల నిర్వహణలో పోలీస్ సిబ్బంది ఎలా ఉండాలి అన్న వాటిపై అవగాహన కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రజలు గుంపులు గుంపులుగా ఉండడం, అక్రమంగా సమావేశం అవడం, ఎలాంటి ధర్నాలు, నిరసనలు, ఉత్సవాలు చేసుకోవడం చట్టరీత్యా నేరము అని తెలిపారు. ఆ అక్రమ సమావేశాన్ని చెదరగొట్టే క్రమంలో పోలీసు వారు గుంపులు గుంపులుగా ఉన్న ప్రజలపై మొదట మైకు ద్వారా హెచ్చరికలు జారీ చేస్తామని, గుంపులు చెదరి పోనీ పక్షంలో భాష్పవాయువు లాఠీచార్జి చేయడం జరుగుతుందని తెలిపారు. చివరిగా గుంపులు చెదరి పోనీ పక్షంలో శాంతిభద్రతల పరిరక్షణలో



భాగంగా చివరి గుంపు పై పోలీసు వారు కాల్పులను జరిపి, ప్రజల ధన,మాన, ప్రాణ నష్టం వాటిల్లకుండా శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా పోలీసులపై విధంగా మాక్ డ్రిల్ ద్వారా ప్రజలకు అవగాహన కల్పించడం జరిగిందని వారు తెలిపారు. కావున చట్టం ఉల్లంఘన చేసిన వారిపై అవసరమైతే ఏ సాయికైనా పోలీసులు చర్యలు చేయుద రన్న సంకేతాన్ని ప్రజలకు ఇచ్చే ఉద్దేశంతోనే ఈ కార్యక్రమం చేపట్టడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వన్టౌన్ సిఐ సుబ్రహ్మణ్యం,టూ టౌన్ సిఐ. అశోక్ కుమార్, రూరల్ ఎస్సై నరేంద్ర, సిబ్బంది పాల్గొన్నారు.

# అంతర్రాష్ట్ర రైల్వే దొంగ అరెస్టు : రైల్వే జిఆర్పి సీఐ

**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** అంతర్రాష్ట్ర రైల్వే దొంగను అరెస్టు చేసినట్లు రైల్వే జిఆర్పి సీఐ నాగరాజు ఈ సందర్భంగా వారు విలేకరులతో మాట్లాడుతూ ముద్దాయి సాబన్న తండ్రి వెంకటప్ప లేట్ స్వగ్రామం యాదగిరి ప్రస్తుతం గంగా పరమేశ్వరి కళ్యాణ మండపం దగ్గర యాదగిరి టౌన్ లో నివసించే వారిని తెలిపారు. యాదగిరి జిల్లా కర్ణాటక రాష్ట్రానికి చెందిన నివాసి ఇతను అని, యాదగిరి రైల్వే స్టేషన్ నందు రైలు ఎక్కి యశ్వంతపూర్ వరకు వయా గుంతకల్లు అనంతపురం ధర్మవరం హిందూపురం మీదుగా రైళ్లలో తరచూ ప్రయాణం చేసే వాడని తెలిపారు. రైళ్లలో అజాగ్రత్తగా, అప్రమత్తంగా లేకుండా, నిద్రిస్తూ విలువైన వస్తువులను తీసుకెళ్తున్న ప్రయాణికులే లక్ష్యంగా వారి వద్ద గల విలువైన సెల్ ఫోన్లు ఇతర వస్తువులు అదును చూసి దొంగలిస్తూ, వాటిని అమ్మి, సొమ్ము చేసుకుని, తన జలసాలకు ఖర్చు చేసేవాడు అని తెలిపారు. ఈ మధ్యకాలంలో జరిగిన ధర్మవరం ఆర్పిఎస్ కు సంబంధించి రెండు దొంగతనం కేసులకు సంబంధించిన విచారణ చేయు క్రమంలో దొంగ గురించి ధర్మవరం రైల్వే ఇన్స్పెక్టర్ నాగరాజు కు వచ్చిన ఖచ్చితమైన సమాచారం ఆధారంగా ధర్మవరం ఆర్ పి ఎస్ ఐ ఆధ్వర్యంలో ఒక ప్రత్యేక టీంను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధర్మవరం ఆర్పిఎఫ్ వారి సహకారంతో శుక్రవారం దొంగను అరెస్టు చేసి, గుంతకల్లు రైల్వే పోలీస్ స్టేషన్, ధర్మవరం రైల్వే పోలీస్ స్టేషన్ల లకు సంబంధించిన దొంగతనం కేసులలో దొంగలించబడిన 1,55,000 విలువ గల సెల్ ఫోన్ ,ఇతర విలువైన



వస్తువులను రైల్వే ఇన్స్పెక్టర్ సూచనల మేరకు ధర్మవరం ఆర్ పి ఎస్ ఐ-వెంకటేశ్వర్లు తన సిబ్బంది సాయంతో దొంగను అరెస్టు చేసి దొంగలించబడ్డ సొమ్మును దొంగ నుంచి రికవరీ చేసి రిమాండ్ నిమిత్తం గుంతకల్లు రైల్వే కోర్టుకు నందు హాజరు పరచడం జరిగిందన్నారు. ఇదే ముద్దాయి మీద బెంగుళూరు జిఆర్పి స్టేషన్ నందు కూడా మరో 5 దొంగతనం కేసులు ఉన్నట్లు తెలిపారు. రైళ్లలో ప్రయాణం చేయు ప్రయాణికులు తమ వద్ద విలువైన వస్తువులను తీసుకెళ్ళు సమయంలో తప్పనిసరిగా తగు జాగ్రత్తలు తీసుకోవాలని రైల్వే ప్రయాణికులకు విజ్ఞప్తి చేశారు.

# నాణ్యత గల విద్య ప్రభుత్వ కళాశాలలోనే సాధ్యం - ప్రిన్సిపాల్ ప్రశాంతి



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** ప్రతి విద్యార్థికి నాణ్యత గల విద్యను ప్రభుత్వ కళాశాలలోనే సాధ్యమవుతుందని ప్రిన్సిపాల్ ప్రశాంతి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం విద్యార్థులకు అన్ని రకాల సదుపాయాలతో పాటు వివిధ సంక్షేమ పథకాలను కూడా ప్రవేశపెట్టడం జరిగిందని, నిష్ణాతులైన అధ్యాపకులచే చక్కటి విద్యను అందిస్తూ ఉత్తమ ఫలితాలను సాధించడం జరుగుతుందని తెలిపారు. పరీక్ష ఫలితాలు వెల్లడైన తర్వాత అధ్యాపకులు ఇంటింటా తిరుగుతూ ప్రవేశాల కొరకు ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఈనెల 15వ తేదీ నుండి ఇంటర్మీడియట్ ప్రవేశాలు కొరకు అడ్మిషన్లు ప్రారంభం కావడం జరిగిందని తెలిపారు. ఆసక్తిగల పదవ తరగతి ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఆన్లైన్ మార్కుల జాబితాతో నేరుగా కళాశాలకు వచ్చి అడ్మిషన్ (టీసీ లేకపోయినా) పొందే అవకాశం ఉందని తెలిపారు. మా కళాశాలలో ఎంపీసీ, బైపిసి, సిఇసి, హెచ్ఈసి గ్రూపులలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం తదుపరి ఒకేషనల్ నందు ఎంఎల్టి, ఈటీ, సిరికల్చర్ గ్రూపులు కూడా కలవని తెలిపారు. విద్యార్థుల తల్లిదండ్రులకు ఆర్థిక భారం లేకుండా ప్రైవేట్ కళాశాలలకు ధీటుగా ఉత్తమ బోధనతో ఉత్తీర్ణతను కూడా సాధించడం జరుగుతోందని తెలిపారు. 2024 మార్చిలో ఉత్తమ ఫలితాలలో ద్వితీయ బైపీసీలో జి. పవన్ కుమార్954/1000, ద్వితీయ ఎంపీసీలో ఎం. లక్ష్మీ కుమార్ 942 మార్కులు, బి. గౌతమ్ 915 మార్కులు, ద్వితీయ ఈ టిలో ఎం.ప్రశాంత్ 833/1000, ద్వితీయ ఎం.ఎల్.టిలో వై.లిఖిత్ కుమార్830 మార్కులు మొదటి సంవత్సరం సీఈసీ లో ఎం. శాంతప్ప413/500, మొదటి ఎమ్మెల్ టి లో ఎం. ఎం. డి. ఆ యుబ్ 449 మార్కులు సాధించడం జరిగిందన్నారు. మరి ఫీజు వివరాలలో సైన్సు కు రూ.2,209, ఆర్ట్సీ కు రూ.1309, ఒకేషనల్ కు రూ.2,459 కట్ట వలసి ఉంటుందని తెలిపారు. ప్రస్తుతం సప్లమెంటరీ పరీక్షలు జరుగుతున్నప్పటికీ అడ్మిషన్స్ కొరకు సిబ్బంది కళాశాలలో అందుబాటులో ఉంటారని తెలిపారు. జూన్ ఒకటో తేదీ నుండి కళాశాల తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు. కావున విద్యార్థుల తల్లిదండ్రులు ప్రైవేట్ కళాశాలలో వేలకు వేలు డబ్బులు ఖర్చు చేయకుండా, ప్రభుత్వ కళాశాలలో చేర్పించాలని వారు తెలిపారు.

### చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు

# పాల్పడితే కఠిన చర్యలు తప్పవు..

-రామగిరి సీఐ, ఎస్సై




**రామగిరి మేజర్ న్యూస్:** రానున్న నాలుగవ తారీఖున జరగబోయే అసెంబ్లీ మరియు పార్లమెంట్ ఎన్నికల కౌంటింగ్ లో భాగంగా మండల వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు తగు ముందు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఈ క్రమంలోనే ఇటీవల కుంటిమద్ది గ్రామంలో కొంతమంది వ్యక్తులు అరుస్తూ కేకలు వేసుకుంటూ బైకుల్లో తిరుగుతున్నారని మరొక గ్రూపు వారు గొడవపడిన విషయంలో శనివారం ఇరు పార్టీ లను రామగిరి స్టేషన్కు పిలిపించి ఎస్డిపిఓ ధర్మవరం మరియు రామగిరి సిఐ ,ఎస్ఐ సమక్షంలో వారికి కౌన్సిలింగ్ నిర్వహించారు. ఇరు గ్రూపుల వారు ఎటువంటి గొడవలు చేసుకోవద్దని హెచ్చరించి ఇరు గ్రూపుల వారిని బైండోవర్ చేసి తహసీల్దార్ ఎదుట ప్రొడ్యూస్ చేయడం జరిగినది. అలాగే పోలీసు బృందం మాట్లాడుతూ చట్ట వ్యతిరేక కార్యక్రమాలు చేస్తే కఠిన చర్యలు తప్పవని ప్రజలకు సూచించారు.

## ఎన్టిఎఫ్ రాష్ట్ర

## యువజన అధ్యక్షుడిగా సాకే రాజశేఖర్



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విజయవాడలోని నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యాలయంలో ఎన్టీఆర్ రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా శ్రీ సత్యసాయి జిల్లా ధర్మవరానికి చెందిన సాకే రాజశేఖర్ అలియాస్ ఎర్రగుంట రాజాని జాతీయ అధ్యక్షులు కుంభ రవిబాబు సూచన మేరకు నియమించడం జరిగిందని మునుపాటి ఎన్టీఆర్ రాష్ట్ర అధ్యక్షులు నవీన్ తెలిపారు. అనంతరం సాకే రాజశేఖర్ మాట్లాడుతూ నన్ను రాష్ట్ర యువజన అధ్యక్షుడిగా ఎంపిక చేసినందుకు రవిబాబుకు, నవీన్ కు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉదయ్ కుమార్ కు, జిల్లా అధ్యక్షులు శ్రీనివాసులకు, జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్రకు, ఎన్ టి ఎఫ్ కమిటీ సభ్యులందరికీ మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు ను తెలియజేస్తున్నట్లు వారు తెలిపారు. నా మీద నమ్మకం ఉంచి యువజన అధ్యక్షులుగా నియమించినందుకు అహర్నిశలు గిరిజన సమస్యల పైన హక్కుల పైన పోరాడుతానని వారు తెలిపారు.

## అలరించిన నృత్యాలు




**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని త్యాగరాయ గాన సభ యందు శ్రీ తాళ్లపాక అన్నమాచార్య 616 జయంతి వేడుకలు సందర్భంగా శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణంలోని మానస నృత్య కళా కేంద్రం శిష్య బృందం ఆలపించిన సంగీత నృత్య ఉత్సవ కార్యక్రమం అందరిని ఆకట్టుకుంది. ఈ సందర్భంగా గురువు ఆర్ మానస మాట్లాడుతూ అన్నమాచార్య జయంతి వేడుకలకు మమ్ములను ఆహ్వానించి మా శిష్య బృందంచే నాట్యం చేయించడం మాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. తన చిన్న వయసు నుంచే నృత్యం పట్ల ఆసక్తిగా ఉన్నానని, వందల మంది విద్యార్థులకు ఈ నృత్య కళను నేర్పడం జరుగుతోందని తెలిపారు. ఈ త్యాగరాయ గాన సభలో మానస శిష్య బృందం లో సాహిత్య శేఖర్-ఒకపరి కొకపరి, రు త్విక-అదివో అల్లదివో, మాన్విక-వచ్చెను అలమేలుమంగ అను నృత్యాలను చేయడం జరిగిందన్నారు. ప్రేక్షకుల యొక్క హర్షధ్వనాలు మమ్ములను ఎంతగానో సంతోషాన్ని కలిగించిందని తెలిపారు. ఈ అవకాశాన్ని మాకు ఇచ్చిన త్యాగరాయ గాన సభ కమిటీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శిష్య బృందమును, గురువు మానసను, త్యాగరాయ గాన సభ వారు ఘనంగా సత్కరించి మెమొంటోలను పంపిణీ చేశారు.



## సీఎంగా చంద్రబాబు, పుట్టపర్తి ఎమ్మెల్యేగా సింధూర రెడ్డి కావాలని..

# ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు

నల్లమాడ, మేజర్ న్యూస్ : నల్లమాడ మండలం లోని పెద్ద కోట్లపల్లి ఆంజనేయస్వామి దేవాలయం లో శనివారం తెదేపా నాయకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్య మంత్రిగా నారా చంద్రబాబు నాయుడు ను, పుట్టపర్తి నియోజ కవర్గ శాసనస భ్యురాలుగా పల్లె సింధూర రెడ్డి అత్యధిక మెజార్టీతో గెలవాలని పూజలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆంజనేయ స్వామి మూల విరాట్ కి పాలాభిషేకం, పూలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగానే మాట్లా డుతూ రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని పేద ప్రజల కు ఇచ్చిన హామీలను ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రమాణ స్వీకారం తర్వాత మొదటి సంతకం నిరుద్యోగుల డిఎస్సీ పైనేనని, అదేవిధంగా మహి ళలకు ఇచ్చిన హామీ లను నెరవేర్చగల ఏకైక నాయకుడు చంద్ర బాబు అని అన్నారు. అదేవిధంగా మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కోడలు పల్లి సింధూర రెడ్డి తన మామగారి అనుభ వాలతో నియోజకవర్గ పెద్దపీట వేయడానికి అవకాశం ఉందన్నారు. జూన్ 4న జరిగే ఎన్ని కల ఫలితాలలో తెలు గుదేశం పార్టీ ప్రభంజనం సృష్టిస్తుం దన్నారు. అందుకోసం కార్యకర్తలు, నాయ కులు ఎదురు చూస్తు న్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బుట్టి నాగ భూషణం నాయుడు, పుట్ల రవీంద్ర, డి శ్రీనివాసులు, డి గన్ రెడ్డి, మణి కుమారి, కేపీ మంజునాథ్ రెడ్డి, డి. హనుమంత రెడ్డి, పఠాన్ బాబావాలి (సోను ), నితీష్ కుమార్ నాయక్, తావురే నాయక్, బి కే రమణ, జి.దామోదర్, ఎం రవికుమార్, శ్రీనివాసులు, ఎం. చంద్రారెడ్డి, అంజిబాబు, వి. ఈశ్వరయ్య, జె. నరసింహులు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

## ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు



నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పాలపాటి దిన్నె శ్రీ ఆంజనేయస్వామి ఆలయంలో శనివారం పూజలు నిర్వహిం చారు. ఉదయం నుండి ఆలయ శుద్ధి, అలంకరణ, ఆకు పూజలు, అభిషేకాలు, అర్చ నలు, దూప దీప నైవేద్యాలు సమర్పిం చారు. వివిధ ప్రాంతా ల నుండి భక్తాదు లు స్వామి వారిని దర్శిం చుకున్నారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. శ్రీ రామ నామ స్మరణతో ఆల య ప్రాంగణం మారుమోగింది.

## కారు..బైక్ ఢీ - ఇరువురికి గాయాలు

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బొమ్మిరెడ్డి పల్లి డాబా సమీపంలో శనివారం జాతీయ రహదారి పై ఎదురు ఎదురుగా కారు, ద్విచక్ర వాహనం ఢీ కొనడం జరిగింది. ఈ సంఘటనలో ద్విచ్రక వాహన దారు నికి గాయాలు కాగా, చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు. గాయపడిన వారు మండల పరిధిలోని బాలేపల్లి తాండకు చెందిన బాలాజీ నాయక్, సుశీల బాయి లుగా గుర్తించారు. పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని పరిశీలించి, గాయపడ్డ బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు తెలిపారు.






# అక్రమంగా తరలిస్తున్న టపాసులు స్వాధీనం : పట్టణ సిఐ యతీంద్ర

మడిగుబ్బ, మేజర్ న్యూస్ : ఎలాంటి అనుమ తులు లేకుండా, ఎన్ని కల నిబంధనలకు వ్యతిరేకంగా అక్రమం గా నిల్వ ఉంచి తరలి స్తున్న రూ.1, 46, 210 విలువ చేసే టపాసు లను స్వాధీనం చేసు కొని కేసు నమోదు చేసినట్లు పట్టణ సీఐ యతేంద్ర శనివారం తెలిపారు. మండల కేంద్రానికి చెందిన నాగార్జున అనే వ్యక్తి ఎటువంటి అనుమ తులు లేకుండా టపా సులు నిల్వ ఉంచు కున్నాడని, ప్రస్తుత ఎన్నికల నేపథ్యంలో శాంతిభద్రతల పరి రక్షణ, అసాంఘిక కార్యకలాపాల నిరోధా నికి ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పెద్ద ఎత్తున తనిఖీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. విషయాన్ని గుర్తించి అప్రమత్తమై వాటిని సురక్షిత ప్రాంతాలకు తరలించ డానికి ప్రయత్నిస్తున్న సమాచారం తమకు సమాచారం రావ డంతో మేరకు స్థానిక పెట్రోల్ బంకు వద్ద దాడి చేసి అతని వద్ద నుండి భారీ ఎత్తున టపాసులు స్వాధీనం చేసుకున్నామన్నారు. స్వాధీనం చేసుకున్న టపాసులు విలువ సుమారు ఒక లక్ష 50వేల వరకు ఉంటుం దన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న నేప థ్యంలో ఎవరైనా ఎన్ని కల నియమాలకు వ్యతిరేకంగా



టపాసు లు, పెట్రోలు, డీజలు వంటివి వాటిని విడిగా అక్రమంగా నిల్వ ఉంచుకున్న విక్రయిం చిన చట్టరీత్యా చర్యలు చేపడతామ న్నారు. కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# నరసాంబుది గ్రామంలో పోలీసుల కార్డెన్ సెర్చ్

అగళి మేజర్ న్యూస్: మండలంలోని సమస్యాత్మక గ్రామమైన నర్సం బుది గ్రామంలో మడకశిర రూరల్ సిఐ రాజ్ కుమార్,పట్టణ సిఐ మనోహర్,ఎస్సై వీరేష్ ఆధ్వర్యంలో 15 మంది పోలీసులతో శనివారం కార్డెన్ సర్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని పలువురు అనుమానితుల ఇళ్లకు వెళ్లి తనిఖీలు చేశారు. ఎన్నికల కౌంటింగ్ దగ్గర పడుతున్న సందర్భంలో గ్రామంలో రాజకీయ పార్టీల కార్యకర్తలు, నాయకుల మధ్య ఎటువంటి కక్షలు, కార్పన్యాలు ఉండకూడదని ఎన్నికల కౌంటింగ్ తర్వాత ఎలాంటి సభలు, సమావేశాలు, ఊరేగింపులు నిర్వహించకూడదన్నారు. బెల్ట్ షాపులు నిర్వహించిన, లూజ్ పెట్రోల్ విక్రయించిన అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని గ్రామస్తులకు పోలీసులు హెచ్చరించారు. ఈ తనికి లో ఎలాంటి డాక్యుమెంట్లు లేని 18 వాహనాలను సీజ్ చేసినట్లు వారు తెలిపారు. 144 సెక్షన్ అమల్లో ఉందని ఈ ప్రాంతాల్లో ముగ్గురికి మించి ఎక్కువ మంది గుమి కూడవద్దని సూచించారు.. ఈ కార్యక్ర



మంలో మడకశిర సీఐలు రాజ్ కుమార్, మనోహర్,ఎస్సై వీరేష్, గుడిబండ ఎస్సై ముని ప్రతాప్, రోళ్ల ఎస్సై రాజశేఖర్, ఏఎస్ఐలు శ్రీరాములు,బషీర్ , కానిస్టేబుల్ శివ తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో ఘనంగా హజరత్ ఖాజా బందే నవాజ్ ఉరుసు మహోత్సవం

## - ముఖ్య అతిథిగా హాజరైన నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : నగరంలోని కళ్యాణదుర్గం బైపాస్ రోడ్డులో శనివారం మధ్యాహ్నం హజరత్ ఖాజా బందే నవాజ్ ఉరుసు మహోత్సవం సందర్భంగా ప్రత్యేక అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిం చారు. హజరత్ ఖాజా బందే నవాజ్ వెల్ఫేర్ ట్రస్ట్ వ్యవస్థాపకుడు రహిమాన్ ఆధ్వర్యంలో ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా నిర్వహించడం గర్వకారణమని అనంతపురం నగర మేయర్ మొహమ్మద్ వసీం సలీం తెలియజేశారు. హజరత్ హాజా బందే నవాజ్ ఉరుసు మహోత్సవాన్ని పురస్కరించుకొని ప్రతి ఏటా అన్నదాన కార్యక్రమాన్ని ట్రస్ట్ నేతృత్వంలో ప్రత్యేక సేవా కార్యక్రమాలను నిర్వహించడం గర్వకారణ మని కొనియాడారు. సమాజానికి మేలు చేసే సమాజం కోసం తోడ్పడే ఇలాంటి వారి సేవలు ఎంతో ఉపయోగమని ఆయన



కొనియాడారు. సమాజ శ్రేయస్సుకు పాటుపడుతున్న ఇలాంటి వారి సేవలను ప్రతి ఒక్కరూ కొనియాడాలని కోరారు. ఈ సందర్భంగా అన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొని భక్తులకు స్వామివారి అన్న ప్రసాదా న్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ విభాగం అధ్యక్షుడు సైఫుల్లా బేగ్, కార్పొరేటర్ కమల్ భూషణ్, వైయస్సార్సీపి నాయకులు తానీషా, జిలాన్, ట్రస్ట్ సభ్యులు ముజాహిద్, ఫరూక్, సలీం మాలిక్, దావూద్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు వేసవి వినోదం

కదిరి, మేజర్ న్యూస్ : పట్టణంలోని విద్యార్థులలో శాస్త్రీయ దృక్పథం, గణితం, చిత్రలేఖనం, మ్యా జిక్స్,భాష, తదితర అంశాలలో అవగాహన కల్పించడానికి వారం రోజులపాటు వేస వినోదం కార్యక్రమం ప్రారంభిస్తున్నట్లు జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు బి నర్సారెడ్డి పేర్కొ న్నారు. ఆదివారం నుంచి స్థానిక చలపతి టాలెంట్ స్కూల్ నందు ఈ కార్యక్రమం ఉదయం 10 గంట లకు ప్రారంభమ వుతుందని తెలిపారు. 9 నుంచి 13 సంవత్సరముల వయస్సు గల బాల బాలికలు హాజరు కావచ్చు అన్నారు. ఎలాంటి ఫీజులు లేవని, హాజరు బాధ్యత తల్లిదండ్రులు తీసుకుని వేసవి సెలవులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 94933 59826 సంప్రదించవచ్చన్నారు.

## మెట్ట భూముల్లో పండ్ల తోటల పెంపకానికి దరఖాస్తు చేసుకోండి : ఎంపీడీవో

బుక్కపట్నం మేజర్ న్యూస్ : సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండల పరిధిలో 2024బి25 ఆర్థిక సంవత్సరం క్రింద మెట్ట భూముల్లో పండ్ల తోటలు పెంపకం సంబంధించి దరఖాస్తులు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలియజేశారు.అర్హులైన రైతుల అనగా చిన్న సన్న కారు రైతుల దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు రైతు దరఖాస్తుతో పాటు కింద తెలియపరిచిన పత్రాలను తీసుకురావాలని తెలియజేశారు,ఉపాధి కూలీ బుక్ ,1బి , అడంగలు, రేషన్ కార్డు, ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా,చిన్నా సన్న కారు సర్టిఫికెట్ తీసుకొని మండల ప్రజాపరిషత్ కార్యాలయం లేదా ఉపాధి హామీ ఏపీవోను సంప్రదించాలని తెలియజేశారు.

# ముగిసిన చెన్నకేశవ స్వామి బ్రహ్మోత్సవ వేడుకలు

**- 11వ రోజున స్వామివారికి పుష్పయాగం, శయనోత్సవం వేడుకలు**

**- ఉత్సవ వేడుకలకు హాజరైన వందలాదిమంది భక్తాదులు స్వామివారిని దర్శనం చేసుకున్న వైనం**

ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ : పట్టణంలోని బ్రాహ్మణ వీధిలో గల శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మోత్సవ వేడుకలు ఈనెల 15వ తేదీ నుండి 25వ తేదీ వరకు(11 రోజులు) ఆలయ ఈవో వెంకటేశులు, ఉభయ దాతలు, అర్చకులు, రథోత్సవ కమిటీ అధ్యక్షులు దాశెట్టి సుబ్రహ్మణ్యం, సభ్యులు ద్వారా అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ సందర్భంగా బ్రహ్మోత్సవాల వేడుకల్లో 11వ రోజు శనివారం రాత్రి అర్చకులు కోనేరాచార్యులు, మకరంద బాబు, భాను ప్రకాష్ ,చక్రధర్ వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ పుష్పయాగము, సయనోత్సవము (ఏకాంత సేవను) పురస్కరించుకొని స్వామివారికి తొలి పూజలు నిర్వహించారు. సాంప్రదాయ పద్ధతిలో ఉదయం పుష్పయాగము, రాత్రి శయనోత్సవం నిర్వహించారు. ఉదయం పుష్ప యాగమును అర్చకులు సాంప్రదాయ పద్ధతిలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తొమ్మిది రకాల పొలాలతో ఉత్సవ విగ్రహాలకు వేదమంత్రాలు, మంగళ వాయిద్యాలు నడుమ పూజలు చేశారు. అనంతరం అర్చకులు మాట్లాడుతూ గత పది రోజులుగా నిర్వహించిన బ్రహ్మోత్సవ వేడుకల్లో ఏవైనా దోషాలు, తప్పిదాలు జరిగి ఉంటే మన్నిస్తూ, స్వామివారికి పుష్పయాగమును నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఉభయ దాతలుగా అన్నమయ్య సేవా మండలి పోరాల్ల పుల్లయ్య, పద్మావతి, కుమారుడు పుండరీకాక్ష, వారి శిష్య బృందం వ్యవహరించారు. అనంతరం రాత్రి 7 గంటలకు స్వామివారికి షయనోస్తవం, ఏకాంత సేవను అర్చకులు నిర్వహించారు. ఉభయ దాతలుగా అర్చకులు కోనేరాచార్యులు, మకరంద



బాబు, భాను ప్రకాష్, చక్రధర్, వ్యవహరించారు. తదుపరి పద్మశాలి సంఘం వారిచే అమ్మవారికి చీర, సారే పసుపు, కుంకుమను సమర్పించారు. అర్చకులు మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు విచ్చేసిన దేవతలకు ఆయా లోకాలకు పంపించేందుకు ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని, చెన్నకేశవ స్వామి పూర్తిగా శ్రమ పెరగడంతో వారికి సేద తీర్చడానికే ఏకాంత సేవను ఏర్పాటు చేస్తూ ప్రత్యేక పూజలు కూడా నిర్వహించడం జరిగిందని తెలిపారు. తదుపరి ఉత్సవ పీఠం మీద స్వామి వారిని పవళింపు సేవలో ఉంచడం జరిగిందని తెలిపారు. పవళింపు పూజా కార్యక్రమాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. తదుపరి ఉభయ దాతల పేరిట అర్చకులు అర్చనలు, పూజలు నిర్వహించిన తర్వాత రథోత్సవ కమిటీ తరఫున అధ్యక్షులు దాశెట్టి సుబ్రమణ్యం, సభ్యులు కలసి ఘనంగా అర్చకుల వేదమంత్రాల నడుమ సత్కరించారు. ఆలయము వెలుపల, బయట విద్యుత్ దీపాలతో అలంకరణ, వివిధ పూలమాలతో అలంకరణ చేసిన వైనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం రథోత్సవ కమిటీ వారు, అర్చకులు మాట్లాడుతూ ప్రతి సంవత్సరం మే నెలలో ఈ బ్రహ్మోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని, భక్తాదులందరికి అన్ని సౌకర్యాలు కూడా కల్పించి, వేడుకల్లో వివిధ వాహనాల్లో స్వామివారిని ఊరేగించడం జరిగిందన్నారు.

ఈ వేడుకల్లో ఉభయ దాతల సహాయ సహకారములతోనే విజయవంతంగా ఈ బ్రహ్మోత్సవ వేడుకలు నడుస్తోందని, వారందరికీ పేరుపేరునా వారు కృతజ్ఞతలను తెలియజేశారు. ఈ బ్రహ్మోత్సవాలలో ప్రతిరోజు అన్నమయ్య సేవా మండలి అధ్యక్షులు పోరాళ్ల పుల్లయ్య బృందం, గోదా రంగనాథ మహిళా మండలి గురువు భవాని, అధ్యక్షులు మంజుల, వారి శిష్య బృందం ప్రదర్శించిన కోలాటం, అన్నమయ్య పాటలు ఆలపించిన అన్నమయ్య సంకీర్తనలు అందర్నీ ముగ్ధుల్ని చేయడం పట్ల ఆలయ ఈవో ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉభయ దాతలు, ఆలయ ఈవో వెంకటేశులు, ఆలయ సిబ్బంది రామశాస్త్రి, మల్లికార్జున, హరి, రథోత్సవ కమిటీ సభ్యులు,భక్తాదులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## చినుకు పడితే
# కుంటను తలపిస్తున్న రోడ్డు..

**- రోడ్డు మరమ్మత్తులు చేయండి మహాప్రభు అంటూ వాహనదారులు**

బుక్కపట్నం మేజర్ న్యూస్ : శ్రీ సత్యసాయి జిల్లా బుక్కపట్నం మండలం కేంద్రంలోని బుక్కపట్నం పుట్టపర్తి రోడ్డు నల్లనమ్మ గుడి దగ్గర గుంతలమయంగా మారడంతో చినుకు పడితే కుంటను తలపించే విధంగా రోడ్డు తయారవుంది, నీటిలో గుంతలు ఉండడంతో వాహనదారులకు ఇబ్బందిగా మారింది పలువురు వాహనదారులకు ప్రమాదం జరిగితే బాధ్యులు ఎవరని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ప్రభుత్వ అధికారులు స్పందించి రోడ్డు మరమ్మత్తులు చేయాలని వాహనదారులు విన్నవించారు



# చిన్నమ్మ పరుష ఉత్సవాలు ప్రారంభం..

**- భారీగా తరలివచ్చిన భక్తులు - భక్తులు పొర్లు దండాలు**

నల్లమాడ, మేజర్ న్యూస్ : చిన్న వయసు లోనే అనేక ఒడిదుడుకులు ఎదుర్కొని తన మహిమలతో వంకర కుంట సమీపాన తుమ్మలా యల దుర్గమ్మలో వెలసిన పసిబాల చిన్నమ్మ అమ్మవారి ఉత్సవాలను శనివారం నుండి ప్రారంభించినట్లు నిర్వాహకులు, గ్రామ పెద్దలు తెలిపారు. శనివారం దాసంగాలతో పరషను ప్రారంభించి, 26న విడిదినం, 27న (సోమవారం) బసిరెడ్డిపల్లి నుండి మధ్యాహ్న 3 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటలకు అమ్మ వారినిగుట్ట వారి బావి వద్దనుంచి పసిబాల చిన్నమ్మ గుడి వద్దకు చేరుకొని రాత్రి భజన కార్యక్రమాలు నిర్వ హిస్తారు. ఈ క్రమంలోనే అమ్మవారి పసి బాల చిన్నమ్మ అమ్మవారి జీవిత చరిత్రను ఉరముల వారిచేత విశిష్టతను వివరించడం.. అమ్మ వారికి ఎలువ కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుంది. 28 మంగళవారం ఎడ్ల బండ్లు తిప్పుట రాత్రి గొప్ప మేటి కళాకారుల ఆధ్వర్యంలో పంచర త్నాలు ఉచిత పౌరాణిక నాటక ప్రదర్శన కార్యక్రమాన్ని నిర్వహి స్తున్నట్లు తెలిపారు. 29 బుధవారం కుంకాలు కార్యక్రమంతో పరుష పరస ముగింపు కార్యక్రమం ఉంటుందన్నారు. అదేరోజు 12 గంటల నుంచి అమ్మవారి ఊరేగింపు కార్యక్రమం. బత్తెనపల్లి, వీరేపల్లి పేట పూజారుల ఆధ్వ ర్యంలో ఈ కార్యక్రమం ఘనంగా నిర్వహించ డం జరుగుతుంది. ఈ పరషకు అనేక ప్రాంతాల నుండి తరలివచ్చి అమ్మవారి సేవ



కార్యక్ర మాలను పాల్గొనడం తోపాటు అన్నదాన కార్యక్రమాలు ఇతర సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహించడం కొనసాగుతోంది. ఈ కార్యక్రమాలు గ్రామ పెద్దలు డీసీఎంఎస్ మాజీ చైర్మన్ కేశవరెడ్డి, మాజీ సర్పంచ్ జయంత్ రెడ్డి, సర్పంచ్ కుల్లాయప్ప, ఎంపీటీసీ సుగుణమ్మ, గ్రామంలోని యువ కులు, నాయకుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు.

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్: 63011 07116

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
మడకశిర టౌన్, మడకశిర రూరల్,
గుడిబండ, రాయదుర్గం ఇన్‌చార్జ్,
రాయదుర్గం టౌన్, రాయదుర్గం రూరల్,
పుట్టపర్తి రూరల్, కొత్త చెరువు,
యల్లనూరు, పెద్దపప్పూరు, పుట్లూరు,
పెద్దవడుగూరు, యాడికి.

# కౌంటింగ్ సిబ్బందికి మొదటి విడత ర్యాండమైజేషన్ : డిఆర్ఓ

పుట్టపర్తి. మేజర్ న్యూస్ : సార్వత్రిక ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ నిర్వహణ కోసం మొత్తం 915 మంది కౌంటింగ్ సిబ్బందికి మొదటి విడత ర్యాండమైజేషన్ ద్వారా విధులను కేటాయించడం జరిగిందని డిఆర్ఓ కొండయ్య పేర్కొన్నారు. శనివారం కలెక్టర్ కార్యాలయంలోని ఎన్ఐసి హాలు లో ఎన్నికల కౌంటింగ్ మొదటి రాండమైజేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఐటి నోడల్ ఆఫీసర్ రామమోహన్ రావు,నెట్‌వర్క్ ఇంజనీర్ విజయ కుమార్,టెక్నికల్ అసోసియేట్ రవి కృష్ణ, ఈడియం హరీష్ కుమార్, టెక్నికల్ అసోసియేట్ శ్రీనివాసులు పాల్గొన్నారు. సార్వత్రిక ఎన్నికలు - 2024లో భాగంగా కౌంటింగ్ సిబ్బందికి విధులను కేటాయించే మొదటి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియను చేపట్టారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ ఎన్నికల కమీషన్ నిర్ణయించిన ప్రకారం కౌంటింగ్ సిబ్బందికి నియామక ఉత్తర్వులను సంబంధిత తహసిల్దార్ల ద్వారా అందివ్వడం జరుగుతుందన్నారు. కౌంటింగ్ సిబ్బందికి ఆయా నియోజకవర్గ స్థాయిలో సంబంధిత రిటర్నింగ్ అధికారుల సమక్షంలో ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించిన శిక్షణను ఇవ్వనున్నట్లు తెలిపారు. 3వ ర్యాండమైజేషన్ నిర్వహించి ఏ టేబుల్ లో కౌంటింగ్ నిర్వహించాలో తెలపడం జరుగుతున్నారు.

